# ఇస్లాం మూలసూత్రాలు

مبادئ الإسلام
( تلغو )



# ఇస్లాం మూల సూత్రములు

మూలం :

## హమూద్‌బిన్‌ముహమ్మద్ అల్లాహిమ్

అనువాదం :

## మౌలానా ముహమ్మద్ ఉమరి అబూ అబ్దుల్లాహ్

# 1

# ఇస్లాం మూల సూత్రములు

ఈ భూమిపై నివసించు సర్వజనులు, వారి పలు మతములు పలు విధములైన పేర్లతో పిలువబడ్డాయి. ఏదో ఒక వ్యక్తి పేరుతోనో లేక ఏదో ఒక జాతి పేరుతోనో నామకరణము గావింపబడ్డాయి.

ఉదాహరణమునకు : క్రీస్తు మతము ఏసుక్రీస్తు పేరుతోను, బౌద్ధమతము, బుద్ధుని పేరుతోను పిలువబడగా, జర్దుష్తి మతము దాని స్థాపకుడు జర్దుష్ పేరుతో కీర్తి గాంచినది. అలాగే యూద మతము యహూదా అనే జాతి ద్వారా పేరు పొందినది.

కాని ఇస్లాం ఏ ఒక్క వ్యక్తికి గాని, లేక ఏ ఒక్క జాతికి గాని సంబంధించిన మతము కాదు. ఇస్లాం అనే ధాతువు మూలంగా దానికి ఆ పేరు వచ్చినది.

## ఇస్లాం అంటే శాబ్దిక అర్థము, దాని నిజస్థితి

ఖురానే షరీఫ్ ఆధారముగా అరబ్బీ నిఘంటువులలో ఆ పదానికి "లోబడి వర్తించుట, శిరసావహించుట, ఆజ్ఞాపించు వాని ఆజ్ఞల ప్రకారము నడుచుకొనుట, అతడు వదులుకోమన్న పనులు ఎదురు చెప్పకుండా వదులుకొనుట" అని అర్థము.

కావున ఇస్లాం అంటే అల్లాహ్ చెప్పిన మాట వినడము, ఎలాంటి అభ్యంతరము లేకుండా ఆయనకు వశము కావడము అని భావము. ముస్లిము అల్లాహ్ మాట విని ఆయన ఆజ్ఞల ప్రకారము నడుచుకొని ఆయన నిషేధించినటువంటి వస్తువులను వదులుకొని జీవించినప్పుడే ఈ ప్రపంచ రీతి ప్రకారము జీవించు వారిలో ఒకడు కాగలగుతాడు.

ఈ ప్రపంచములోని ప్రతి వస్తువు ఒక ప్రత్యేక నిబంధన లేక దృఢమైన చట్టాన్ని అనుసరించి నడుస్తున్నదని అందరికి తెలిసిందే. సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు, రాత్రి, పగలు, భూమి, చెట్లు, జంతువులు ఇవన్నియు వాటి సృష్టికర్త అల్లాహ్ నియమించిన నిబంధనల ప్రకారము నడుచుకొనుచున్నాయి.

అలాగే మనిషి సౌందర్యము, అతని శరీర భాగములు మలచబడిన చక్కదనము మరియు నీరు, ఆహారము, వెచ్చదనము, గాలి, వెలుతురు, విశ్రాంతి, నిద్దుర వంటి వస్తువులను గురించి మనిషి అవసరాలు గమనించినచో మనిషి కూడా ఇతర జీవుల వలనే ఒకే రీతి చట్టాన్ని అనుసరించి వున్నాడని అందులో అతని

కోరికకు ఇష్టాయిష్టాలకు ఎలాంటి చోటు లేదని మనకు తెలుస్తున్నది.

ఈ సంపూర్ణమైన రీతికి ప్రపంచములోని ప్రతి వస్తువు కట్టుబడి యున్నది. ప్రకృతి అంతా అల్లాహ్‌కే వశమై సాగిపోతున్నది. ఈ ప్రపంచానికి సృష్టికర్త, గొప్ప శక్తి గల రాజు అల్లాహ్ (త I) మాత్రమే.

సర్వ అధికారములు అతనివే. సృష్టించువాడు అతడే. సర్వలోకాల సృష్టికర్త, సమస్త అధికారములు గల చక్రవర్తి ఆయనే.

ఈ ప్రకారముగా ఇస్లామే సర్వ ప్రపంచాలకు ఏకైక మతమని రూఢీ అయినది. ఎందుకనగా నీవు పైన తెలుసుకున్న ప్రకారంగా ఇస్లాం అంటే లొంగిపోవుట, ఆజ్ఞాపించువాని ఆజ్ఞలను పాటించుట, వద్దన్న విషయాలను ఏ అభ్యంతరము చెప్పకుండా వదిలివేయడము అని అర్థము.

కావున ఇక్కడ ఆజ్ఞాపించువాడు అల్లాహ్ ఒక్కడే, ఎవ్వరూ ఆ మహానుభావునికి సమానుడు కాడు. అధికారము, సృష్టికరణ ఆ మహానుభావునికే చెల్లును. మానవుడు కూడా సర్వలోక వస్తువుల వలె ఈ విషయాలలోనూ సమానుడు. ఇది ఇలా వుండగా మానవునికి జన్మమునిచ్చి, పోషించి ప్రపంచములో మరెవ్వరికి ఇవ్వని విశేషశక్తి అల్లాహ్ అతనికి ప్రసాదించాడు.

మంచి, చెడును ఎన్నుకొనే శక్తిని కలిగించి మంచి దారి ఏదో, తప్పు దారి ఏదో సర్వ మానవాళికి దైవం తన ప్రవక్తల ద్వారా తెలిపెను.

వారందరిలో చిట్టచివరి ప్రవక్త ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ (వారందరిపై అల్లాహ్ దీవెనలు కలుగవలెను). అల్లాహ్ మాట విని, అతన్ని ఆరాధించి, అన్ని కర్తవ్యములు సరియగు పద్ధతిలో నిర్వహించి, చేయరాని పనుల నుంచి

తప్పుకుని పుణ్యదారిని ఎన్నుకున్న వ్యక్తే మత చట్ట ప్రకారము స్వచ్ఛమైన ముస్లిము.

ఎవరైతే తప్పుదారిని ఎన్నుకొని, అల్లాహ ఆరాధనలు విడనాడి, చేయకూడని (హరాం) పనులు చేయునో అతనే కాఫిర్(అవిశ్వాసి). వీరందరికి (అల్లాహ ఎదుట హాజరయ్యే రోజు) విచారణ జరుగు రోజున ఫలితము తప్పక లభించును.

అల్లాహ ఈ విధంగా ఖురానులో తెలిపినాడు :

﴿ فَمَن يَعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ خَيْرًا يَرَهُ ﴾ (మీలో ఏ ఒక్కరు రవ్వంత పుణ్యము చేసినా దాని ఫలితము పొందెదరు.

﴿ وَمَن يَعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ شَرًّا يَرَهُ ﴾ అలాగే ఏ కొద్ది పాపము చేసినను ఫలితము అనుభవించెదరు.)

ఈ ప్రకృతిలోని ప్రతి అందము మానవుని కొరకే సృష్టించబడినది. భూలోకము, సప్త సముద్రాలలో వున్నవన్నిటిని అల్లాహ మానవునికి ఉపయోగపడేటట్టు చేశాడు. కాలాన్ని పగలు, రాత్రిగా విభజించి అతని అనుకూలానికే. ఇదంతా చేసింది అల్లాహ ఒక్కడే. ఆయన తననే ఆరాధించమని మరి తనకు సాటి కల్పించరాదని మానవాళికి ఆజ్ఞాపించాడు.

● ● ●

# ఈ కారుణ్యము నుంచి

1. ఈ సృష్టి సౌందర్యాలు దైవ నిరూపణకు పెద్ద ఆధారాలు. అది గ్రహించి అల్లాహ్ మాత్రమే నిజమైన దేవుడు అని, అతను తప్ప మరెవ్వడు ఆరాధనకు అర్హుడు కాడని తెలుసుకొనవలెను.

2. ఈ ప్రపంచములో ఏ భయమూ, ఆందోళనా లేకుండా ప్రశాంతంగా జీవించవలెను. మనిషికి తన ప్రతి కార్యములోను మంచి కల్గును. కావున ప్రవక్త (సల్లం) గారు ఇట్లు తెలిపినారు :

మూమిన్ (విశ్వాసి) స్థితి ఎంత విచిత్రముగా నున్నది. అతని ప్రతి పనిలోను మంచి కూడి వున్నది. అతనికి లాభము కలిగినచో (అల్లాహ్‌కు) కృతజ్ఞత తెలుపును. నష్టము కలిగినచో ఓర్చుకొనును. ఈ ఘనత మూమిన్(విశ్వాసి)కు మాత్రమే లభించును.

ఈ జన్మెత్తినది ఎందుకని మానవునికి బాగా తెలుసును. అల్లాహ్‌ను ఆరాధించుటకుగాను, ఆ మహానుభావున్ని ఆరాధించుటకే మనుషులు, జిన్నాతులు సృష్టించబడ్డారు. వారి నుంచి ఏ ఫలితము అల్లాహ్ ఆశించడు. తనను పోషించమని వారిని కోరలేదు. అతనే ఉపాధి కల్పించేది. గొప్ప శక్తిశాలి అల్లాహ్ మాత్రమే. అలాగే ఈ జీవితము ముగిసినచో ఫలితము పొందు ప్రదేశమందు తన ప్రభువు ముందు హాజరు కావలెనని మానవునికి బాగా తెలుసును.

అల్లాహ్ మనిషికి జన్మమిచ్చి ఆహారము ప్రసాదించి, కనబడే, కనబడని ఎన్నో భాగ్యములు కటాక్షించి, సృష్టిలోని ప్రతి వస్తువు అతనికి వశమయ్యేటట్టు

చేసెను. ఈ వాస్తవాన్ని ఈ ఆయత్‌లో గమనించండి :

﴿ أَلَمْ تَرَوْا أَنَّ اللَّهَ سَخَّرَ لَكُم مَّا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ وَأَسْبَغَ
عَلَيْكُمْ نِعَمَهُ ظَاهِرَةً وَبَاطِنَةً ﴾

(ఏమి నీకు తెలియదా అల్లాహ్‌యే మీ అందరి కొరకు భూమ్యాకాశాలలో గల ప్రకృతిని మీ వశం చేసెను. మీ కళ్ళకు కనపడే మరియు గుప్తముగా నున్నవి ఎన్నో భాగ్యములు మీకు లభ్యము చేసెను.)

– (ఖుర్‌ఆన్ : లుఖ్మాన్ – 20

﴿ اللَّهُ الَّذِي جَعَلَ لَكُمُ الْأَنْعَامَ لِتَرْكَبُوا مِنْهَا وَمِنْهَا تَأْكُلُونَ ﴾

(అల్లాహ్ మీ కొరకు జంతువులను సృష్టించెను. సవారి చేయుటకు మరియు వాటి ద్వారా మీరు ఆహారము పొందుచున్నారు.) – (ఖుర్‌ఆన్)

﴿ اللَّهُ الَّذِي خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ وَأَنزَلَ مِنَ السَّمَاءِ مَاءً فَأَخْرَجَ
بِهِ مِنَ الثَّمَرَاتِ رِزْقًا لَّكُمْ وَسَخَّرَ لَكُمُ الْفُلْكَ لِتَجْرِيَ
فِي الْبَحْرِ بِأَمْرِهِ وَسَخَّرَ لَكُمُ الْأَنْهَارَ ۝٣٢ وَسَخَّرَ لَكُمُ
الشَّمْسَ وَالْقَمَرَ دَائِبَيْنِ وَسَخَّرَ لَكُمُ اللَّيْلَ وَالنَّهَارَ ﴾

(భూమ్యాకాశాల సృష్టికర్త అల్లాహ్ మాత్రమే. ఆయనే ఆకాశము నుంచి వర్షము కురిపించువాడు. మీ కొరకు ఆ నీటిలో పండ్లు, పంటలు పండించెను.

అల్లాహ్ తన ఉత్తరువులో సముద్ర ప్రయాణము కొరకు పడవలను మీకు అధీనము చేసెను. అలాగే నదులు, సూర్యచంద్రులు, పగళ్ళు, రాత్రులను అన్నియు మీకు ఉపయోగపడేటట్టు చేసెను.)

– (ఖుర్‌ఆన్ : ఇబ్రహీం – 32, 33)

﴿ أَلَمْ تَرَ أَنَّ ٱللَّهَ سَخَّرَ لَكُم مَّا فِي ٱلْأَرْضِ . . . ﴾

(ఏమి మీరు చూడలేదా, గమనించలేదా నిస్సందేహముగా అల్లాహ భూమిపై గల వాటినన్నిటిని మీ కొరకు వశపరచెను.)

– (ఖుర్‌ఆన్ : అల్‌హజ్ – 65)

3 – ముస్లిము ఈ జీవితములో ఏ కార్యము మొదలుపెట్టినా ఏదో ఒకటి (పాపమో, పుణ్యమో) లభించునని, జీవితం శాశ్వతం కాదని అతనికి బాగా తెలుసును. ప్రపంచము కేవలము ఒక బాటలాంటిది, శాశ్వత జీవితానికి రహదారి. అందుకే మనము రాబోయే జీవితానికి సరిపడు తినుబండారములను, ఇతర ఆహారములను సమకూర్చుకొనుటకు శాయాశక్తులా ప్రయత్నించవలెను. భోగభాగ్యములను ప్రసాదించు అల్లాహకు సంతోషము కల్గించుటకు ప్రతి మనిషి పోటిపడి సత్కార్యములు ఇక్కడ చేయవలెను.

జీవిత ఐశ్వర్యాలు ముస్లిముకు లభించినచో అవి శాశ్వతము కాదు; జీవిత నౌక ప్రశాంతంగా సాగడానికి మాత్రమే వాటిని ఉపయోగించుకోవాలని భావించవలెను.

4 – ముస్లిం తన ప్రభువు ప్రసన్నతను ఖియామత్(పునరుత్థానపు) రోజున పొందును. దీనివలన నరకమునకు దూరమై స్వర్గము పొందును. ఖురానులో ఈ విధంగా ప్రకటించబడినది :

﴿ فَمَن زُحْزِحَ عَنِ ٱلنَّارِ وَأُدْخِلَ ٱلْجَنَّةَ فَقَدْ فَازَ ۗ وَمَا ٱلْحَيَوٰةُ ٱلدُّنْيَآ
إِلَّا مَتَٰعُ ٱلْغُرُورِ ﴾

(ఎవరైతే నరకము నుంచి తొలగించబడి స్వర్గములో ప్రవేశించెదరో వారే జయము పొందువారు. ఈ ప్రపంచ జీవితము కేవలము ఒక బూటకము.)

మీరు ఇది వరకు తెలుసుకున్న ప్రకారము - ఇస్లాం మతమే నిజ మతము. అది తప్ప ఏ ఇతర మతాన్ని అల్లాహ్ ఒప్పుకోడు.

﴿إِنَّ الدِّينَ عِندَ اللَّهِ الْإِسْلَامُ﴾

(నిస్సందేహముగా అల్లా దగ్గర నిజ ధర్మము ఇస్లాం మాత్రమే)
అని ఖురాను బోధించినది.

﴿وَمَن يَبْتَغِ غَيْرَ الْإِسْلَامِ دِينًا فَلَن يُقْبَلَ مِنْهُ وَهُوَ فِي الْآخِرَةِ مِنَ الْخَاسِرِينَ﴾

(ఎవడైతే ఇస్లాం తప్ప ఇతర మతాన్ని కోరుతాడో అతని కోరిక సమ్మతింపబడదు. అలాంటివాడు పరలోకములో నష్టపోవు వారిలో ఒకడు.)

అలాగైతే ఈ (గొప్ప) మతాన్ని తెలుసుకునే మార్గమేది? రాండి తెలుసుకొందాము.

● ● ●

# అల్లాహ్ ధర్మము తెలుసుకొనే మార్గము

మానవుడు ఎన్ని తెలివితేటలు గలవాడైనా, ఎంత పెద్ద మేధావి అయిన అల్లాహ్ ఉత్తరువులు, ఆజ్ఞలు, ఆయనచే నిషేధించబడిన విషయాలు తన తెలివితేటల ద్వారా తెలుసుకొనజాలడు. తన లాంటి మనిషి వేరొక మనిషి మనసులోని మాట వెలువడే వరకు లేక ఆ పని అతను చేసేవరకు తెలుసుకోలేడు. అప్పుడు సృష్టికర్త అల్లాహ్ అభిప్రాయమును ఎలా తెలుసుకోగలడు?

అల్లాహ్ అభిప్రాయము మరి ఆ మహానుభావుని షరీఅత్(మత సాధనములు) తెలుసుకొనుటకు ప్రవక్తలు మానవులకు అందించిన దైవ సందేశాలు తప్ప మరి ఏ మార్గమూ లేదు. అల్లాహ్ (త I) తన దాసులపైన మిక్కిలి కరుణ గలవాడు.

కాబట్టి వారిని తమ అమాయకత్వము అంధకారముతో తమ ఇష్టప్రకారము తప్పటడుగులు వేయుటకు వదలలేదు. వారి వద్దకు ప్రవక్తలను (తన సందేశాలతో) దూతలుగా పంపెను. వారివెంట దివ్యమైన ఆకాశ గ్రంథములు దింపెను. వారు ప్రజలకు అవి ప్రచారం చేసారు. అల్లాహ్ అభిప్రాయం వారికి తెలియజేస్తూ అతని సంతోషం మరి సంతృప్తిని పొందే విధానాన్ని బోధించినారు.

అలాంటి వారిలో చివరి ప్రవక్త హజరత్ ముహమ్మద్ బిన్[1] అబ్దుల్లా అల్‌హాషిమి, ఆయన తరువాత ఇంకే ప్రవక్త రాబోడు.

---

1. ఇబ్నె లేక బిన్ అంటే కొడుకు.

# దైవ ప్రవక్తల గురించిన విషయాలు

ప్రవక్తలే అల్లాహ్ చట్టములను మనుషులకు తెలుపువారని, ఇందుకు మరే మార్గము లేదని ఇదివరకు మీరు తెలుసుకున్నారు. అయితే వారి గురించి మనము తెలుసుకొనుట ఎలా? వారు చెప్పేటివన్ని నిజమేనని నమ్ముటకు ఆధారాలేవి? వారు నిజంగా ప్రవక్తలేనని నమ్ముటకు ఋజువులేవి?

## ప్రవక్తల (సల్లం) వాస్తవికతపై ఆధారములు

1 – మీరు గమనించండి. వారు తమ కొరకు ఏమి కోరలేదు. ప్రజల మేలే ఎల్లప్పుడు కోరి, వారికి నష్టము కలిగించే వాటి నుంచి హెచ్చరించేవారు.

2 – వారి బోధనలు, వారు తెలిపినవి, కంటికి కానరాని విషయాలు, సాధారణ మానవుడు తన తెలివితేటల ద్వారా తెలుసుకొనలేడు. వారు తెలిపిన ప్రతీది నిజమైనది.

3 – ప్రతి ఒక్క ప్రవక్తకు అల్లా ఒక పెద్ద మహిమను ప్రసాదించినాడు. దాన్ని ప్రజలు సవాలు చేయలేరు. అలాంటిది వారు చేసి చూపించలేరు. ఉదాహరణకు

ప్రవక్త హజరత్ నూహ్ (అ।) తనను చంపమని ప్రజలను కోరియుండెను. కాని వారు అతన్ని చంపలేకపోయిరి. అప్పుడు ఆయన వద్ద ఏ అంగరక్షకుడూ లేడు. కాఫిరులు (అవిశ్వాసులు) ఆయన మీద ద్వేషము, కక్షలను కలిగియుండేవారు.

అలాగే హజరత్ మూసా (అ।)కు విచిత్రమైన కఱ్ఱ మహిమగా లభించియుండెను.

భూమిపైన వేసినచో అది పాముగా మారేది. మరలా చేతిలోనికి తీసుకున్నచో సాధారణ కఱ్ఱగా అయేది.

మరి ఈసా(ఏసు అ।) అల్లా అనుమతితో గ్రుడ్డివానికి చూపు ప్రసాదించేవారు. కుష్ఠువానికి రోగ నివారణ చేసేవారు. మరణించిన వారిని తిరిగి బ్రతికించేవారు.

ఐతే హజరత్ ముహమ్మద్ (సల్లం) దివ్యఖురాను వంటి గొప్ప పవిత్ర గ్రంథమును ప్రజలకు అందించెను. ఆయన చదువు లేనివాడు. ఎవరి దగ్గర చదువుకోనూ లేదు. వ్రాత నేర్చుకోలేదు. బాల్యములో తల్లిదండ్రులను పోగొట్టుకుని అనాధగా మిగిలిన జీవితాన్ని గడిపినారు. అయిననూ ఆయన ప్రజలకు బ్రహ్మాండమైన ఖురానును అందజేశారు. అలాంటి ఖురాను కాదు కదా, అందులోని పది సూరాలు(అధ్యాయము) కూడా గొప్ప గొప్ప కవులు, మేధావులు రచించలేకపోయిరి.

చివరికి అలాంటి ఒక్క సూరానైనా రచించమని ఛాలెంజ్ చేసారు. కాని ఎవరు సృష్టించలేకపోయారు. (అంతేకాదు) ఎవరూ ఎన్నటికి అలా రచించనే లేరు. ఈ భావాన్ని దివ్య ఖురానులో అల్లా ఈ విధంగా తెలిపాడు.

﴿ قُل لَّئِنِ اجْتَمَعَتِ الْإِنسُ وَالْجِنُّ عَلَىٰ أَن يَأْتُوا بِمِثْلِ هَٰذَا الْقُرْآنِ
لَا يَأْتُونَ بِمِثْلِهِ وَلَوْ كَانَ بَعْضُهُمْ لِبَعْضٍ ظَهِيرًا ﴾

(ఓ ముహమ్మద్ ప్రవక్త! తెలుపుము, మనుషులు, జిన్నాతులు కలిసి ఇలాంటి ఖురాను రచించాలనుకున్నా రచించలేరు. వీరిలోని కొందరు మరికొందరితో కూడి ప్రయత్నించిన ఇలాంటిది ఎన్నటికి చేయలేరు.)

అల్లాహు(త।) ప్రతి జాతిలోను వారిలో నుండే ఒక్కరిని ప్రవక్తగా నియమించాడు ఆ జాతి ప్రజల అభిరుచికి తగ్గట్టు మోజిజా (మహిమ)ను ప్రవక్తలకు

ప్రసాదించాడు. పూర్వ ప్రవక్తలందరూ ఒక ప్రత్యేక జాతి కొరకు ప్రవక్తలుగా నియమింపబడిరి. కావున వారి ప్రవక్తత్వం, దాని గడువు ఆ ప్రజలతో ముగిసిపోయెను. కాని హజరత్ ముహమ్మద్ (సల్లం) చివరి ప్రవక్త. అల్లాహ్ ఆయనకు మానవాళి ప్రపంచములో ఉన్నంతవరకు వారికి ఉపయోగపడు రీతిలో శాశ్వత మోజిజా (దివ్య ఖుర్‌ఆన్) ఇచ్చినాడు.

సాధారణంగా మనకు కనిపించే మోజిజాలు గత ప్రవక్తలందరికి ఇవ్వబడ్డాయి. కాని ఖురాన్ షరీఫ్ జ్ఞానము, వివేకములతో కూడియున్న దివ్య గ్రంథము.

జరుగబోయే కాలాలలో కూడా మనిషి పరిస్థితులకు అనుకూలముగా వుండు గ్రంథము. ఇది ఒక విశేషం.

సహోదరా! నీవు అల్లాహ్‌కు నచ్చిన ఏకైక మతము ఇస్లాము అని తెలుసుకుంటివి కదా, ఇక నీవు తెలుసుకోవలసిన విషయం : అల్లాహ్‌కు, అతన్ని ఆరాధించువారికి నచ్చిన ఇస్లాం ఏదో దాని వివరాలు తెలుసుకొందాము రమ్ము. నీవు ఇదివరకు తెలుసుకున్న ప్రకారం ఇస్లాం అంటే మానవుడు తనను తాను అల్లాహ్‌కు అర్పించడం, ఆయనకు వశమైపోవడము. ఏకైక దేవుడైన అల్లాను మాత్రమే ఆరాధించడము. అల్లాహ్‌కు సమానము ఎవరూ లేరు. ఇంకనూ ఇస్లాం అంటే అల్లాహ్ సేవలో ప్రవక్తలందరూ చెప్పిన ప్రకారముగా మనిషి చేయు పనులు,

ఆ ప్రవక్తలందరికి చివరివారు అయిన హజరత్ ముహమ్మద్ (సల్లం) అందజేసిన సందేశాలు పూర్వ మతాల ఆచారాలన్నిటిని రద్దు చేసినవి. ఇక చివరి ప్రవక్త షరీఅత్ అనుసరించి అల్లాను ఆరాధించుటయే ఇస్లాం. ఇందుకు విరుద్ధంగా చేయు వ్యక్తి అల్లాహ్ నిర్ణయించిన మతమును తిరస్కరించినవాడు అవుతాడు.

ఈ విషయములు మనసులోయున్న ఈమాన్(విశ్వాసము)ను తెలుపుతాయి. ఇవి విశ్వాసానికి ప్రతిరూపాలు.

ఏ హృదయము విశ్వాసముతో నిండియుండునో అదే నిజమైన ఇస్లాం. దీనివలనే దాసుడు అల్లాహ్(త॥)సంతోషము, ప్రసన్నత పొందును. ఇలాంటి ఇస్లామే అల్లాహ్శిక్ష నుండి ముస్లిమును రక్షించును.

●●●

# 1. విశ్వాస ప్రకటన

ఇస్లాం (భవనము) అయిదు స్థంభాల మీద నిలచివున్నది.

1 – అల్లాహ్ తప్ప మరెవ్వరూ దేవుడు కాజాలడు. ముహమ్మద్ (సల్లం) అల్లాహ్ ప్రవక్త అని సాక్ష్యం చెప్పడము.

ఈ సాక్ష్యమునకు ఆవశ్యమైనది ఏమిటంటే అల్లాహ్ మాత్రమే నిజదేవుడు అని నమ్మి చాటి చెప్పడము.

ఆయనే కాకుండా ఇతర దేవుళ్ళు కూడా ఉన్నారనడము అసత్యము, బూటకము. వారెవ్వరూ ఎలాంటి లాభ నష్టములు కలిగించలేరు. అలాంటివారు ఆరాధనకు అర్హులు కారు.

అలాగే అల్లాహ్ సమస్త విశ్వానికి అధిపతి, విశ్వ వ్యవస్థను నడిపే నిర్వాహకుడు. తాను నిర్ణయించిన చట్టం ప్రకారము లోక పరిపాలన జరుపును. అల్లాహ్ ఈ విధంగా తెలిపినాడు :

﴿ إِنِ ٱلْحُكْمُ إِلَّا لِلَّهِ ۚ أَمَرَ أَلَّا تَعْبُدُوٓا۟ إِلَّآ إِيَّاهُ ۚ ﴾

పరిపాలన అధికారము అల్లాహ్‌కు తప్ప మరెవ్వరికి తగదు. తనను వదలి మరెవ్వరిని ఆరాధించకూడదని ఆయన ఆజ్ఞాపించాడు.

పరిపాలన విషయములో అందరిని విడనాడి కేవలం అల్లాపైనే ఆధారపడవలెను.

﴿ إِنِ ٱلْحُكْمُ إِلَّا لِلَّهِ ۖ يَقُصُّ ٱلْحَقَّ ۖ وَهُوَ خَيْرُ ٱلْفَٰصِلِينَ ﴾

(ఆజ్ఞాపించే హక్కు అల్లాహ్‌కు మాత్రమే తగును. ఆయనే నిజము తెలుపును

ఆయనే అందరికన్నా ఎంతో చక్కగా నిర్ణయం చేసేవాడు.)
- (ఖుర్ఆన్: అన్ఆమ్ - 57)

﴿ أَفَحُكْمَ الْجَاهِلِيَّةِ يَبْغُونَ وَمَنْ أَحْسَنُ مِنَ اللَّهِ حُكْمًا لِقَوْمٍ يُوقِنُونَ ﴾

(వారు అజ్ఞాన కాలపు తీర్పు కోరుతున్నారా, విశ్వసించు వారి కోసము అల్లాహ కన్నా గొప్పగా న్యాయము చేయువారు ఇంకెవ్వరున్నారు?)

అందుకే అన్ని విధములైన ఆరాధనలు అల్లాహ్‌కే అర్పించవలెను. ఇంకెవ్వరికి వంగి లేక తలదించి గౌరవించరాదు. అల్లాహ్‌ను తప్ప ఇంకెవ్వరిని ఏమి అడుగరాదు. ఎవ్వరినీ ఏమీ కోరకూడదు.

ముహమ్మద్(సల్లం) వారిని దైవ ప్రవక్త అని మనస్సాక్షిగా ఒప్పుకొనడం అంటే ఆయన అల్లాహ్ వైపున పంపబడిన ప్రవక్తయని అంగీకరించడము. అలాగే ఆయన నీతి నిజాయితీ గల వాడని నమ్మడము. అల్లాహ్ సందేశాలు తెలుపుటలో అసత్యము నుంచి రక్షింపబడినవాడు.

జరిగిన విషయాలు, ఇకపై జరగబోయే విషయాల గురించి ఆయన తెలిపిన విషయాలన్నిటిలోను ఆయన నిజత్వాన్ని అంగీకరించవలెను. ఆయన తెలిపిన ప్రతిదానికి అల్లాహ్ పంపిన వహీ[1]యే ఆధారము.

﴿ إِنْ هُوَ إِلَّا وَحْيٌ يُوحَىٰ ۝ عَلَّمَهُ شَدِيدُ الْقُوَىٰ ﴾

ముహమ్మద్ ప్రవక్త తెలిపే విషయాలు వహీ ద్వారా అందినవే, గొప్పశక్తి గల దేవుడు ఆయనకు నేర్పెను.

---

1 అల్లాహ్ ఆజ్ఞలు, సందేశాలను దైవదూత జిబ్రయీల్ ప్రవక్తంకు తెలుపురీతిని వహీ అంటారు.

అలాగే ప్రవక్త చేయమన్న ప్రతి పనీ చేయవలెను. వద్దనిన ప్రతిపనిని వదిలి వేయవలెను. ఆయన చూపిన బాటలో నడుచుట, అల్లా బాటలో నడుచునట్టులే అగును. అల్లాహ్ ఆజ్ఞలను, ఉత్తరువులను ఆయన కేవలం ప్రజలకు తెలుపువాడు మాత్రమే. స్వయంగా ఆజ్ఞలను జారీ చేసేవాడు కాదు.

అందువల్ల ఆయన్ను తిరస్కరించరాదు. ఆయన్ను నిరాకరించుట అంటే దేవుడిని నిరాకరించినట్లై, అలాగే ఆయన ఆజ్ఞలను అంగీకరించువాడు అల్లాహ్‌ను ఆరాధించినట్లే.

● ● ●

# 2 – నమాజు

ఇస్లాము రెండవ స్తంభము నమాజు. శరీర శుభ్రతతో మొదలై, ఆత్మ, మనసు పరిశుభ్రతతో ముగిసిపోవును. ప్రతిరోజు రాత్రీ, పగలూ అయిదు సార్లు చేయబడును. దానివలన మనిషి విశ్వాస శక్తి పెరుగును. సృష్టికర్త స్తుతి నుంచి మైమరచినప్పుడు నమాజు ద్వారా మరలా దేవున్ని ఆరాధించవలెను. మానవుడు నమాజు ద్వారా తన రోజును మొదలు పెట్టును. ఎందుకంటే తొలి నమాజు సమయము ఉషోదయముతో మొదలై సూర్యోదయముతో ముగుసును.

ఇక అర్ధరోజు పనిలో గడిపిన తరువాత మనిషికి అలసట కలిగినపుడు జొహర్ నమాజు సమయమగును. ఈ నమాజు వలన మరోసారి శరీర శుభ్రత కల్గును. తన్ను పరిపాలించువాడితో మానవుడు సహాయము, కరుణ మరియు ఈ జీవితములో మంచిగా కాపాడి పరలోకంలో తన పాపములు మన్నించమని కోరును. ఇలాగే ఒక నమాజు నుంచి, రెండవ నమాజు వరకు అల్లాహ్‌ను తలచి, వేడుకునే అవకాశము అల్లాహ్ సన్నిధికి చేరువరకు నమాజు ద్వారా మనిషికి లభించును.

కావున దైవ ప్రవక్తవారు ఈ విధంగా ప్రకటించారు :

"మీ ఇంటి ద్వారము ముందర ఒక సెలయేరు ప్రవహించిన మీరు శరీరమును అందులో 5 సార్లు శుద్ధి పరచిన మీ దేహము మీద మురికి మిగులునా?"

(అప్పుడు ఆయన అనుచరులు) సమాధానమిచ్చిరి : "లేదు, మిగలదు," మరల ప్రవక్త వారు చెప్పిరి :

"అలాగే అల్లాహు (త ।) అయిదు నమాజుల ద్వారా మనిషి పాపములను శుద్ధి చేయును."  ( సహీబుఖారి )

నమాజులు మసీదులో చదివినచో ముస్లిం సహోదరులు ఒకరినొకరు కలుసుకునే భాగ్యమునకు నోచుకొందురు. అందువలన వారి మధ్య ప్రేమ, మమకారము, కరుణ వంటి మంచి వాతావరణము ఏర్పడును. నమాజు మనిషిని తప్పుడు మాటలు, చెడ్డ పని నుంచి దూరముగా నుంచును. ప్రతి విషయములోనూ నమాజు దాసునికి సహాయము చేయును. అల్లాహ ప్రకటించెను.

﴿ وَٱسْتَعِينُوا۟ بِٱلصَّبْرِ وَٱلصَّلَوٰةِ ﴾

(నమాజు మరియు ఓర్పు ద్వారా (అల్లాతో) సహాయము కోరండి.)

● ● ●

# 3 – జకాత్ (ధర్మదానము)

మూడవ స్తంభము : జకాత్ అంటే ధన సంబంధమైన ఆరాధన. అది ధనవంతులపై ప్రతి సంవత్సరము ఒకసారి విధించబడును. అన్ని రకాల ధనములలో ఇస్లాము ద్వారా నిర్ణయింపబడిన భాగము.

ధనికుల నుంచి తీసుకుని పేదవారికి పంచబడును. నిరుపేదల అవసరాలు తీర్చుటకూ, ధన వ్యామోహము నుంచి ధనికున్ని తొలగించుటకు జకాత్ నిర్ణయింపబడినది. కావున అల్లాహుతఆలా చెప్పిన వాక్యము వినండి :

(మీరు ధనమును అధికముగా ప్రేమింతురు.) ﴿ وَتُحِبُّونَ ٱلۡمَالَ حُبّٗا جَمّٗا ﴾

*(ఖుర్‌ఆన్ : అల్‌ఫ్రజ్ - 20)*

జకాతు వలన ధనము పెరుగును మరి పవిత్రమగును. దివ్య ప్రవక్తగారు ఇలా చెప్పెను :

**«ما نقص مال من صدقة بل تزده، بل تزده»**

దానధర్మము వలన ధనము తరగదు, పైగా పెరుగును. గమనించారా? జకాతు ద్వారా ధనము పెరుగును. పిసినిగొట్టుతనము, స్వార్థము వంటి చెడు అలవాట్ల నుంచి మనుషులకు విముక్తి కలుగును. ముస్లిం సహోదరుల మధ్య సమాజ ఐక్యతకు అవకాశము లభించును. ధనికుడు పేదవానిపై కరుణ చూపును. పేదవాడు ధనికుడ్ని ప్రేమించును. అన్నిటికన్నా మించి అల్లాహు (త I) ఇబాదత్(ఆరాధన), మాట వినడము ఆ మహానుభావుని ప్రసన్నతను పొందుటకు కారణమగును.

# 4 – రోజా (ఉపవాసము)

ఉపవాసము ద్వారా అల్లా ఆరాధనకు తగిన అన్ని అంచులు పూర్తి అవును. మానవున్ని అల్లాహ్‌కు మరింత దగ్గర చేయును. ప్రవర్తనను అభివృద్ధి చేయును, నడవడిక, గుణాలను సరిదిద్దుకొనుటకు సహకరించును. అల్లాహ్ పట్ల భయ భక్తులు జనించుటకు కారణమగును.

﴿ كُتِبَ عَلَيْكُمُ الصِّيَامُ كَمَا كُتِبَ عَلَى الَّذِينَ مِن قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُونَ ﴾

(మీపై ఉపవాసము (రోజా) పూర్వము వెలసిన జాతులపై విధించబడినట్లె మీపైన విధించబడినది. దాని వలన మీలో భక్తి కలుగును.)

– (ఖుర్‌ఆన్ : బఖర – 183)

గమనించండి! పూర్వ జనులపై కూడా ఉపవాసము విధించబడినది. వారిని శుద్ధి చేయుటకు, జీవిత కష్టాల నుంచి దాని ద్వారా సహాయము పొందుటకు. ఎందుకంటే ఉపవాసము ఓర్పుకు మార్పు పేరు. కోరుకున్నది. పొందుటకు ముఖ్య కారణాలలో ఓర్పు ఒకటిది. కావున అల్లాహ్ (త ।) ఈ విధంగా చెప్పెను :

﴿ وَاسْتَعِينُوا بِالصَّبْرِ وَالصَّلَوٰةِ ﴾

(నమాజు మరియు ఓర్పు ద్వారా అల్లాహ్‌ను సహాయము అర్థించండి.)

# 5 – "హజ్"

పైన వివరించబడ్డ ఇస్లామ్ స్తంభాలలో ఏ ప్రత్యేకత, ప్రభావములు ఉన్నాయో ఇందులో కూడ అవి కలిగియున్నాయి.

ఉదహరణానికి : ఉపవాసము మనసుకు ఓర్పు, తిండి, నీరు కోరికలను విడిచి కష్టమును భరించుట వంటి గుణములు నేర్పును. అలాగే "హజ్" చేయు వ్యక్తి ప్రయాణ కష్టాలను భరించును, అయిన వాళ్లను, బంధుమిత్రులను, మనసు కోరికలకు దూరమగును.

హజ్ చేయువాడు ధనమును ఖర్చుపెట్టును. ఇది జకాత్‌లో గల స్వభావమే కదా !.

ఎలాగైతే నమాజు చేయువాడు శరీరము వంచి పని చేయవలెనో అలాగే తవాఫ్ (కాబతుల్లా చుట్టూ 7 సార్లు తిరుగుట), సయి (సఫా, మర్వా గుట్టం మధ్య 7 సార్లు నడుచుట), మినా, అరఫాత్, ముజ్‌దలిఫా, జమరాత్ వంటి ముఖ్య స్థలాలకు చేరుకొనుట, లబ్బైక్ పలుకుట, ఎల్లప్పుడు అల్లాహ ధ్యానము, స్తుతిలో యుండుట వంటి శరీర ఆరాధనలు అందులో కలవు. కావున హజ్ అంటే ధన, శరీర, మనసుతో కూడియున్న ఆరాధన. ఒకే చోట, ఒకే సమయమున ముస్లిములందరు గుమికూడుట వంటి విషయాలలో అది నమాజులాంటిది. కాని అరఫాత్ మైదానములో పలుభాషలు మాట్లాడే పలు దేశాల ప్రజలు ఒకే విధమయిన వస్త్రములలో యుండుట హజ్ విశేషము, అందులోని ప్రత్యేకత.

హజ్ ఒక బహిరంగ ప్రజాసభగా కనబడును. అది పలు దేశాలు, రంగులు, జాతులు వేరైనా అన్ని తరహాల ముస్లిములను ఒకేచోట చేర్చును. వారందరూ ఈ సభలో కూడి వారివారి పరిస్థితులు, కష్టసుఖాలు, అర్థము చేసుకొని ఒకరినొకరు ఓదార్చునట్లు తెలియును.

(మన) ప్రవక్త హజరత్ రసూలుల్లా (సల్లం) మినా, అరఫాత్ ప్రదేశాలలో ప్రజలతో చర్చించిరి. అల్లాహ వాక్యములను వారికి తెలిపిరి. తాను అన్ని విషయాలు, సందేశాలు ప్రజలకు తెలిపినట్లు దానికి అల్లాహ (త ।)యే సాక్షి అని పలికెను. ప్రజలకు రసూలుల్లాహు(సల్లం) వారు మంచి ఆదర్శమూర్తులు.

హజ్ అంటే అల్లాహ ఆజ్ఞకు శిరసావహించడము. ప్రవక్త హజరత్ ఇబ్రాహిం (అలైహిస్సలాం) కాబతుల్లా భవన నిర్మాణము పూర్తి చేసినపుడు ప్రజలను హజ్ ఉద్దేశముతో కాబతుల్లా వద్దకు రమ్మని ప్రకటించవలసినదిగా అల్లాహ ఆజ్ఞాపించెను. కావున ప్రజలు హజ్ చేసిరి. ఇక ఖురాను ఈ విధంగా తెలుపుతున్నది :

﴿ وَأَذِّن فِي ٱلنَّاسِ بِٱلْحَجِّ يَأْتُوكَ رِجَالًا وَعَلَىٰ كُلِّ ضَامِرٍ يَأْتِينَ مِن كُلِّ فَجٍّ عَمِيقٍ ﴾

(హజ్ కొరకు నీ వద్దకు పాదయాత్ర లేక సన్నని (బలహీనమైన) ఒంటె మీద ప్రపంచ వివిధ దూర ప్రాంతాల నుంచి రమ్మని ప్రజలలో ప్రకటించుము.)

*- (ఖుర్ఆన్ : హజ్ - 27)*

ఈ ప్రకారంగా మానవుడు ఇస్లాము స్తంభములాంటి అన్ని పుణ్య కార్యములు నెరవేర్చెను. అతడు ఈ అయిదు పుణ్య కార్యములు అల్లాహను లాలించు, పాలించువాడుగా భావించి ఇస్లాంను దైవధర్మముగా స్వీకరించి, ముహమ్మద్

(సల్లం) వారిని సన్మార్గం బోధించు ప్రవక్తగా అంగీకరించి ఈ పనులు చేస్తూ అదే విశ్వాసముపై ప్రాణము వదిలినచో అల్లాహ్ కృప వలన అతనికి స్వర్గ ప్రవేశము లభించును.

ఒకవేళ ఈ పుణ్య పనులు ఈమాన్(విశ్వాసం) లేకుండా చేసినచో అతనికి ఎలాంటి లాభము కలుగదు. అల్లాహ్ (త ।) కఠినశిక్ష నుంచి ఆ పుణ్యములు రక్షించలేవు. వాడు ముస్లిం పేరుకు అర్హుడైనా ఏమీ ప్రయోజనము లేదు.

అందుకే హృదయమంతా ఈమాను (విశ్వాసము)తో నిండియుండుట ఆవశ్యము. ఈమాన్ స్తంభాలు ఆరు. ఇదిగో ఆ ఆరుస్తంభాల నిదర్శనాలు :

● ● ●

# ఈమాన్ స్తంభాలు

ఇస్లాం స్తంభాలలోని మొదటిది : అల్లాహ్ తప్ప మరెవ్వరూ దేవుడు కాజాలడు, మరియు ముహమ్మద్ (సల్లం) వారు అల్లాహ్ ప్రవక్త అని మనస్పూర్తిగా ఒప్పుకొనడము.

కనుక ముహమ్మద్(సల్లం) అల్లాహ్ ప్రవక్త అని ఒప్పుకున్నచో దానిపై కొన్ని విషయాలు ఆధారపడి వుంటాయి. ఆయన ఇకపై అన్నికాలాల ప్రజలందరికీ ప్రవక్తగా నియమింపబడ్డాడు. ఆయన తెలిపిన ప్రతి విషయము, వార్త నిజమేనని సమ్మతించవలెను. ఆయన చేయమన్నది చేయుట, వదలుకోమన్న విషయాల నుంచి దూరమగుట తప్పదు. ఆ మహానుభావుడు ఆజ్ఞాపించిన విషయాలలో కొన్ని అంశాలు ఇవి :

- అల్లాహ్ మీద నమ్మకముంచడము.
- దైవదూతలను విశ్వసించడము.
- అల్లాహ్ దించిన గ్రంథములను విశ్వసించడము.
- ప్రవక్తలందరిని అంగీకరించడము.
- రానున్న (తీర్పు) రోజు నిజమేనని ఒప్పుకొనడము.
- అలాగే తఖ్దీర్(విధి)ని నమ్మడము. మంచి, చెడు, అల్లాహ్ వ్రాత ప్రకారము జరుగునని విశ్వసించడము.

ఇవియే ఈమాన్ స్తంభాలు ఇదిగో వాటి సంక్షిప్త వివరాలు :

# 1 – అల్లాహ్‌పై విశ్వాసము

సర్వసృష్టి అల్లాహ్‌పై ఆధారపడి వుందని, ఆయన నిరాకారుడని ఎవ్వరితోనూ ఎలాంటి అవసరము లేనివాడని పూర్తిగా నమ్మడం. అలాగే ఆయన ఎవ్వరికీనీ పుట్టలేదు. ఆయనకు ముందు ఏ సంతతి లేదు. ఆయనకు సంతానమూ లేదు. అలాగే ఆయనకు భార్య, పిల్లలు లేనేలేరు. మనోహరమైన సుగుణాలతో కూడివున్నవాడు.

﴿ ٱلْحَىُّ ٱلْقَيُّومُ ۚ لَا تَأْخُذُهُۥ سِنَةٌ وَلَا نَوْمٌ ۚ لَّهُۥ مَا فِى ٱلسَّمَٰوَٰتِ وَمَا فِى ٱلْأَرْضِ ۗ مَن ذَا ٱلَّذِى يَشْفَعُ عِندَهُۥٓ إِلَّا بِإِذْنِهِۦ ۚ ﴾

(ఆయన అమరుడు, మహాబలశాలి. ఆయనకు తూగు, నిద్దురలాంటివి ఏవి పట్టవు. భూమ్యాకాశాలలోయున్నవి అన్నీ ఆయన సొమ్మే. ఆయన అనుమతి లేనిదే ఆయన దగ్గర సిఫారసు ఎవ్వరూ చేయలేరు.)

*– (ఖుర్ఆన్ : బఖర్ – 255)*

అల్లాహ్ ఎల్లప్పుడూ బ్రతికే వుంటాడు. ఆయన అమరుడు, వినాశనము, మరణము వంటివి ఏవి ఆయనకు కలుగవు. ఎప్పుడూ మెలుకువతోనే యుంటాడు. కునుకే పట్టదు. అజాగ్రత్తగా వుండడు. అన్ని వస్తువులకు ఆయనే యజమాని. ఆయన అనుమతించిన వాడికోసమే సిఫారసు చెల్లుతుంది. ఆయన కేవలం ఒక్కడేనని, ఆయన దైవత్వము – ఆరాధన అతనికి గల పేర్లు (సిఫాత్) లక్షణములు ఇంకెలాంటి దానిలోనూ ఆయనకు భాగస్థుడు గాని సరితూగువారు గాని ఎవ్వరూ లేరు అని విశ్వసించడము అతి ముఖ్యము.

ప్రజలకు, ఆయనకు మధ్యవర్తి ఎవ్వడూ లేడు. అతనే న్యాయముగా అందరిని పోషించువాడు జీవనము, మరణాలకు మూలకారకుడు.

లాభ నష్టములు చేకూర్చేవాడు. ఆయనే అందరి పిలుపు (స్వయముగా) వినును. ఆపద్బాంధవుడు. మొరలాలకించేవాడు. గత్యంతరములేని వాడి పిలుపును విని అందరి అవసరాలు తీర్చువాడు. జనులందరికి ఆయనతో అక్కర మరి ఆయనకు ఎవ్వరితోనూ ఎప్పుడు అక్కఱ ఉండదు.

ఈ ప్రకారంగా విశ్వాసముంచిన వ్యక్తి అల్లాను తప్ప మరెవ్వరిని నమ్ముకోడు. ఇంకెవ్వరికినీ భయపడడు. అతన్ని విడనాడి ఎవ్వరిని వేడుకోడు. ఏ మధ్యవర్తి, సిఫారసీ ఏమీ చేయలేడు. అల్లాహ్ తప్ప మరెవ్వరూ ఎవ్వరికి లాభ నష్టములు కలిగించలేరు.

అల్లాకు మధ్యవర్తులు, సిఫారసు చేయువారు, వలీలు అని వారి గోరీల దగ్గరకు వెళ్ళడము, సిఫారసు అర్థించడము, వారిని లాభము చేకూర్చమని కోరడము శుద్ధ తప్పు మరియు షిర్క్. ఆయన సజీవుడు. మహాబలశాలి, అన్ని విషయాలు ఎరుగువాడు. అందరిపై అధికారము గలవాడు. అల్లాహ్‌తో సమానత్వముగా భావించడము మహాపాపము.

● ● ●

# 2. దైవదూతలపై విశ్వాసం

దైవ దూతలపై విశ్వాసముంచడమంటే అల్లాహ్ తన ప్రవక్త ముహమ్మద్ (సల్లం)కు కొన్ని అగోచరమైన (కంటికి కనబడని) విషయాలు తెలిపిన దానిలో ఒకటిది. వారు గౌరవింపదగిన అల్లాహ్ దాసులు. అల్లా ఆజ్ఞను తిరస్కరించరు. చేయమన్నది తప్పక చేసెదరు. తన ఆరాధనకే అల్లాహ్ వారిని సృష్టించెను. కొన్ని ప్రపంచ బాధ్యతలు వారిపై మోపబడినవి వాటిని వారు నెరవేర్చెదరు. వారు అల్లాహ్ వద్ద సిఫారసు చేయుదురని లేక అల్లాహ్ పుత్రికలని కొందరి నమ్మకాలు తప్పని, ఇవి వారి తప్పుడు కల్పనలేనని నిరూపించబడినది.

అలాగే దైవదూతలు (ఫరిష్తాలు) ఉన్నారని నమ్మడము అవశ్యము. అలాగే వారి గురించి అల్లాహ్, ఆయన ప్రవక్త ముహమ్మద్ (సల్లం) తెలిపిన విషయాలు నిజమని కూడ విశ్వసించడము తప్పని విషయము. ప్రఖ్యాతి గాంచిన దూత హజరత్ జిబ్రయీల్ వారిలోని ఒకరు. అల్లాహ్ తన దాసులకు పంపిన సందేశాలు (వహీ) రసూలుల్లాకు అందించువారు ఆయనే. వారిలో కొందరు మనిషి పాప పుణ్యములను (కర్మలు) వ్రాయుదురు. ఖియామత్ (పరలోకం)లో అవి పుస్తక రూపములో మనిషి ముందర ప్రవేశ పెట్టబడును. వాటిని అతడు గుర్తు పట్టును. వాడు అందులో దేనిని తిరస్కరించలేడు. ఒకవేళ తిరస్కరించిన వాని శరీర భాగములు నిజమని సాక్ష్యమిచ్చును.

●●●

# 3. ఆకాశ గ్రంథములు

అల్లాహ్ తన ప్రవక్తలకు ప్రసాదించిన దివ్య గ్రంథములు నిజమేనని సమ్మతించడము ఈమాన్ స్తంభాలలోని ఒకటిది.

అవి సత్యమని, అల్లాహ్ వద్దనుంచే వచ్చాయని విశ్వసించడము ఆవశ్యము.

వీటిపై ఈమాన్ రెండు విధములుగా యుండును.

1 – ఈమానె ముజ్మల్, అంటే సంగ్రహంగా విశ్వసించడం.

2 – ఈమానే ముఫస్సల్ (వివరంగా విశ్వసించడము)

1 – సంగ్రహముగా విశ్వసించడమంటే ప్రవక్తలలో ఏ ఒక్కరిపై దింపబడిన దివ్య గ్రంథము పేరు తెలిసినా తెలియకున్నా అది నిజమని ఒప్పుకొనవలెను.

2 – ఈమానే ముఫస్సల్ (వివరంగా విశ్వసించడము) ఏ దివ్య గ్రంథము పేరు తెలుపబడినా దానిని ఒప్పుకొనడము. ఖురాన్ షరీఫ్‌లో నాలుగు ఆకాశ పుస్తకాల పేర్లు తెలుపబడ్డాయి. ఖురాను ఐదవది.

1 – మన వద్దనున్న ఖురాను షరీఫ్ ప్రవక్త ముహమ్మద్ (సల్లం ॥)పై దింపబడినది.

2 – తౌరాత్ : హజరత్ మూసా (అలైహిస్సలాం)కు ఇవ్వబడినది.

3 – ఇంజీల్ : హజరత్ ఈసా (అలై ॥)కు ఇవ్వబడినది.

4 – జబూర్ : హజరత్ దావూద్ (అలై ॥)పై దింపబడినది.

5 – సుహుఫే ఇబ్రాహీం : హజరత్ ఇబ్రాహీం (అలై ॥)కు ఇవ్వబడిన కొన్ని చిన్న గ్రంథములు.

ఈ పుస్తకాలన్నిటిని విశ్వసించడము అవశ్యమని ఇదివరకు తెలుసుకున్నాము. కాని ప్రజల వద్ద ఇప్పుడున్న పుస్తకాలేనా ఆనాడు అల్లాహ్ ప్రవక్తల మీద దింపినది?

జవాబు : దివ్య ఖురానుకు ముందు పంపబడిన పుస్తకాలు, ప్రజల వద్ద ప్రస్తుత రూపములో ఉన్నవి అల్లా తన ప్రవక్తల మీద దింపలేదు. అందులో మార్పులు కలిగినాయి.

1 – ఆ పుస్తకాల అసలు రూపాలు లేవే లేవు. ఇప్పుడున్నవి వాటి అనువాదములే. అవి కూడ వాటి అనువాదకులు, విమర్శకుల సలహాలతో కలిసిపోయి యున్నవి.

2 – దివ్య ప్రవక్తగారి కాలములో ఖురాను ఒకేచోట ఒకే గ్రంథములో వ్రాయబడలేదు. ఆయన అనుచరులు దానిని కంఠాపాఠము చేసుకుని భద్రపరచుకుంటూ వచ్చారు. ఆ తరువాత అది ఒక గ్రంథములో చేర్చబడినది. ఇలాగే ఇంజీలు కూడ చేయబడినది.

కాని ఇంజీలు అసలు పుస్తకము తప్పిపోయెను. అనుచరులు భద్రపరచిన దాని ఆధారంగా రెండవసారి వ్రాయబడెను. ఈ ప్రకారమే తౌరాత్ రచన విషయము కూడ జరిగినది.

3 – అన్ని కాలాల ప్రజల కోసము ఆ గ్రంథములు పంపబడలేదు. ప్రతి గ్రంథము ఒక ప్రత్యేక జాతివారికి ఇవ్వబడినవి ఎందుకనగా వారి కాలములో ప్రవక్త పదవికి ముగింపు సమయము రాలేదు. కావున ప్రతి ప్రవక్త తరువాత రాబోయే ప్రవక్త రాక గురించి శుభవార్త తెలిపెను.

4 - పూర్వ పుస్తకముల భాషలన్నియు ఇపుడు అమలులో లేవు. ఈ రోజు ఎవ్వరూ వాటిని అర్థము చేసుకోలేరు. ఎప్పుడైతే భాష అర్థము కాదో, అప్పుడు ఆ భాషలో వ్రాసియున్న దానిపై ఆధారపడడము సమంజసము కాదు.

కాని ఖురాను ప్రవక్త ముహమ్మదుపై దించబడిన అసలు రూపములో ఈ రోజూ కలదు. అందుకు కారణములు ఈ విధంగా కలవు.

1 - దాన్ని కాపాడు బాధ్యత స్వయంగా అల్లాహ (త ‌‌I) వహించాడు. ఖురానులో అల్లాహ ఈ విధంగా తెలిపెను :

﴿ إِنَّا نَحْنُ نَزَّلْنَا الذِّكْرَ وَإِنَّا لَهُ لَحَافِظُونَ ﴾

(నిస్సందేహముగా మేమే ఖురాన్ను దింపినాము. మరి మేమే దాన్ని కాపాడు బాధ్యత నిర్వహించుచున్నాము.) *- (ఖుర్ఆన్ - అన్నిసా 164)*

2 - ఖురాను షరీఫ్ ప్రవక్త (సల్లం I) గారి కాలములో ప్రచురించబడినది. ఒక ఆయత్ (శ్లోకం) లేక ఒక సూరా అవతరించిన పిదప వహీ వ్రాయు వారిలోని ఒకరిని పిలిచి ప్రవక్త ముహమ్మద్ (సల్లం I) ఖురానులో దానిని ఫలానా చోట వ్రాయమని ఆజ్ఞాపించేవారు. అలాగే ఆయన అనుచరులు అప్పుడు దాన్ని కంఠపాఠముగా నేర్చుకునేవారు. అలాగే ఆయన సబబే నుజూల్ ప్రదేశము కూడ మనసులో భద్రపరచుకునేవారు. ఈ అవతరించు సందర్భం విషయాలన్నియు ఒక ప్రత్యేక పుస్తకములో వ్రాసుకునేవారు.

3 - దైవదూత జిబ్రాయిల్ (అలైహిస్సలాం) ప్రతి సంవత్సరం (రమజాను మాసములో) దివ్య ప్రవక్త గారి వద్ద పూర్తి ఖురాన్ షరీఫ్ ఒకసారి వినే వారు. కాని ఆయన మరణించిన సంవత్సరం 2 సార్లు వినిపించుకునెను.

4 - హజరత్ ప్రవక్త (సల్లం) గారి కాలములోనూ, మరియు ఆ తరువాత కాలములోనూ ముస్లిములు ఖురానే షరీఫ్‌ను తమ గుండెల్లో దాచుకొనిరి. అందులో ఏ మార్పు ఏర్పడలేదు. ఒకవేళ వ్రాతలో ఏ మాత్రము మార్పు కలిగినా దాన్ని కంఠస్థం చేసుకున్నవారు కనుక్కోగలిగేవారు.

5 - ఖురాను అవతరించిన భాష ఈ రోజుకీ ఏ మాత్రం మారకుండా నిలిచి ఉన్నది. ఈ అరబ్బీ భాషను బాగా ఎరుగువారు ఖురాను చదివినచో దాని భావాలను, పదాల అర్థాలను బాగా కనుక్కోవచ్చును.

6 - ఖురాను వ్యాఖ్యాతలు (ముఫస్సిరీన్) దాని అర్థము, వ్యాఖానమును ఖురాను పదాలకు విడిగా వ్రాసిరి. ఖురాను షరీఫ్ ఈ రోజుకు భద్రంగా ఉన్నదన్న దానికి పెద్ద ఆధారము ఏమిటంటే -

నీవు కొన్ని ఖురాను గ్రంథాలను తీసికొని వాటిని కంఠస్థం చేసినవారినుండి వినినచో ఏ మాత్రము భేదముండదు. కాని వేరే పుస్తకాల కథేవేరు. ఎందుకనగా వాటి అసలు స్వరూపము, భాషలు మారినాయి. కనుక వాటి పదాలు, అర్థాలు కూడా మారిపోయినాయి.

7 - ఖురాను షరీఫ్ చివరిదైన గ్రంథము. చివరి ప్రవక్తపై అవతరించినది. దాన్ని భద్రపరచుట చాలా అవసరము. ఒకవేళ అందులో ఏ మార్పయిన కలిగినా రాబోవు ప్రజలు దైవగ్రంథము లేకుండా మిగిలేవారు. కాబట్టి అమిత దయ కరుణగలవాడు అయిన అల్లాహ్ తన దాసులను ఇంతపెద్ద నష్టానికి గురి కానియ్యడు. అలాగే వారిని తమ మనోవాంఛల వెంటపడి దారి తెలియక అంధాకారములో కొట్టుమిట్టాడనీయడు.

● ● ●

# 4. ప్రవక్తలపై (విశ్వాసం)

ఈమాన్ ముఖ్య అంశాలలో ఒకటి ప్రవక్తల వాస్తవికతపై నమ్మకము. కొందరిని నమ్మి మరి కొందరిని తిరస్కరించిన సరిపోదు. ప్రవక్తలందరిని వారిపూర్తి విషయాలు తెలిసినా, తెలియకున్నా వారిపై విశ్వసముంచవలెను. వారి పేర్లు మనకు తెలియనీ, తెలియకపోనీ అంతా ఒక్కటే పేరు తెలిసిన తరువాత విషయపూరితంగా నమ్మడము అవశ్యము.

వారందరిపైన విశ్వాసము (ఈమాను) అవసరమని అల్లాహ్ ఆజ్ఞాపించెను. ఎందుకనగా వారందరూ ఒకే గొలుసులోని అనేక ఖండములు లాంటివారు. వెనుకొచ్చిన ప్రతి ఒక్క ప్రవక్త ముందొచ్చిన వారి ఆచారములను పూర్తిచేయువాడు. వీరందరు అందించిన సందేశాలకు ముగింపు చేకూర్చువారు ప్రవక్త ముహమ్మద్ (సల్లం).

కొందరిని నమ్మి మరి కొందరిని తిరస్కరించినచో అందరిని తిరస్కరించిన వారమౌతాము. ఒకే రీతివారిని విభజించినచో దాని వలన, ప్రయోజనమేమి?

ప్రవక్తలలోని 25 మంది పేర్లు ఖురానులో తెలుపబడ్డాయి. మిగతావారి పేర్లు ప్రకటించకుండానే వారి విషయాలు తెలుపబడ్డాయి.

﴿ وَرُسُلًا قَدْ قَصَصْنَاهُمْ عَلَيْكَ مِن قَبْلُ وَرُسُلًا لَّمْ نَقْصُصْهُمْ عَلَيْكَ ﴾

(ఓ ప్రవక్త!) ముందొచ్చిన ప్రవక్తలలో కొందరి కథలు వివరంగా తెలిపినాము. మరి కొందరిని వివరంగా తెలుపలేదు. *– (ఖుర్ఆన్: అన్నిసా. 164)*

ఆ ప్రవక్తలందరూ ముఖ్య భూమికను నిర్వహించారు. వారి సహాయము

లేనిచో అల్లాహ్ గురించి తెలుసుకొనుట వీలుగాని విషయము. వారు అల్లాహ్ సందేశాలు ప్రజలకు అందజేసిన వారు కాబట్టి ఏ తేడాలు భేదాలు లేకుండా సమానంగా అందరి మీద ఈమాన్ (విశ్వాసం) ఉంచవలెను. దైవప్రవక్తలందరిపైన (దివ్యప్రవక్త) మహమ్మద్(సల్లం) వారి ప్రత్యేకతలు ఈ ప్రకారంగా ఉన్నాయి :

1. హజరత్ ముహమ్మద్(సల్లం) సర్వ మానవాళికి ప్రవక్తగా నియమింపబడ్డారు. ఆయనకు ముందున్నవారు తన జాతికి మాత్రం ప్రవక్తగా పంపబడ్డారు. ఆయన తరువాత ఇంకెవ్వరూ ప్రవక్తగా నియమింపబడరు.

2. ముందు ప్రవక్తల ఆచారములు, మోజిజాల[1] వారితోనే ముగిసి పోయాయి. కాని మహమ్మద్(సల్లం) వారి మోజిజా (ఖురాను) ఆరోజూ మిగిలి వుంది. ఆయన సందేశాలు భద్రంగా ఉన్నాయి. అవి పుస్తకరూపములో అందరికి అందుబాటులో యున్నాయి.

3. మహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) వినిపించిన సందేశాలు, ఆచారములు కొత్తవేమీకావు. ముందు ప్రవక్తలు వినిపించినవే. ప్రవక్తలందరి బోధనలు ఒక సుందరమైన భవనము లాంటివి. దాని నిర్మాణములో చాలా మంది పాల్గొన్నారు. ప్రతి ఒక్కడు అందులోని ఒక్కొక్క భాగమును నిర్మించెను. ఆ భవనాన్ని ప్రవక్త ముహమ్మద్(సల్లం) పూర్తి చేసెను.

---

1. మోజిజా (మహిమ) అంటే మానవుడు చేయలేనిది. ఉదాహరణానికి రాతి నుంచి ఒంటెను తెప్పించడము, కఱ్ఱను భూమి మీద వేసిన పాముగా మారడం వంటి విశేషాలను మోజిజా అంటారు. దాన్ని తెలుగులో మహిమలేక మహాత్యము అనవచ్చును.

# 5. పరలోకంపై విశ్వాసం

**పరలోక విశ్వాసమునకు అవసరమైన విషయాలు :**

1. ఈ ప్రపంచము, అందులోని జీవులందరు ఒకరోజు అంతము కాగలరని విశ్వసించవలెను.

2. అంతమైన జీవులందరికి పునురుత్థానపు రోజున మరలా అల్లాహ్ పునర్జీవం ప్రసాదించును.

3. మానవులు ప్రపంచ జీవితములో చేసిన పాప పుణ్యాలకు అక్కడ విచారణ జరుగును. వారు మంచి, చెడులకు ఫలితము అనుభవింతురు.

4. దాసుల పాపపుణ్యాలు వ్రాయబడ్డాయి. లెక్కచేయబడ్డాయి. విచారణ (దండన) రోజు అవి వారి వారి ముందర ప్రవేశపెట్టబడతాయి.

5. ముస్లిములు (విశ్వాసపరులు) స్వర్గమునకే చేరుకొందురు. కాఫిర్లు (అవిశ్వాసపరులు) నరకమును వారి కర్మలకు ఫలితంగా పొందెదరు.

దీనినిబట్టి మనకు తెలిసినది ఏమిటంటే మనిషి జీవితము చావులో ముగిసిపోదు. ఇది ఒక తాత్కాలిక జీవితము, మరి ఆ అంతమే లేని శాశ్వత జీవితానికి మధ్య మజిలి లాంటాది. మరి అందరూ ఒకే లాగున ఫలితము పొందెదరా? లేదు. ఫలితములు వేరుగా నుండును. అల్లాహ్ మాట వినిన సన్మార్గులకు మంచి ఫలితము లభించును. అతని మాట వినని వారు కఠిన శిక్షలో బాధపడెదరు. అందుకే పరలోక విశ్వాసం తప్పని విషయమని మానవ బుద్ధి అంగీకరిస్తున్నది.

ప్రజలు ఈ జీవితములో ఎన్నో పనులు చేయుదురు. ఫలితము సాధారణంగా దొరకదు. ఇది ఇలాగే జరిగిపోవాలా? దౌర్జన్య పరునికి శిక్ష, దౌర్జన్యమునకు గురైన వానికి సహాయము లభించకూడదా? ఇలా జరుగుట మంచిది కాదు గదా. కనుక న్యాయవిచారణ తప్పక జరుగవలెను. కాని అది ఈ ప్రపంచములో కాదు. మరొక ప్రపంచములో జరుగును. హజరత్ ప్రవక్త(సల్లం) చెప్పిన వార్త ద్వారానే ఈ ఫలితము రోజు సత్యమని నిరూపించబడినది. రానున్న తీర్పురోజును విశ్వసించుటకు మూలాంశం ఏమిటంటే పుణ్యాత్ములు పుణ్య పనులు చేయుటలో ఎక్కువ కృషి చేయవలెను. ఇతరులను పాపాలు, నేరాలనుంచి ఆపవలెను. ఈ ప్రపంచ జీవిత పరీక్షలకు ఫలితము అక్కడ లభించును.

● ● ●

# 6. తక్దీర్ (విధి) పై నమ్మకము

విధిపై విశ్వాసము ఇస్లాం మూలకారణాలలో ఒకటి. మనిషి విధిని నమ్మనిచో అతను చేసే ఏ పనీ అంగీకరించబడదు. విధిని నమ్మని వ్యక్తి ఉపవాసమున్నా, నమాజు (ఆరాధన) చేసినా, తాను ముస్లిమని వాదించినా ప్రయోజనమేమీ లేదు. ఎందుకంటే వాడు విశ్వసించు రీతిలో అల్లాను విశ్వసించలేదు. అల్లాహ్‌ను అవిశ్వాసించడమంటే అల్లాహ్ బలహీనుడు అని అజ్ఞాని అని అర్థము. కావున బలహీనుడు. అజ్ఞాని దేవుడు కాజాలడు. ఎందుకనగా దైవత్వానికి కొన్ని లక్షణాలు కలవు. దేవుడు దైవత్వానికి అర్హుడు కావాలంటే అతడు ఎల్లప్పటికీ సజీవుడు, గొప్పబలశాలి, అధికారపరుడుగా ఉండాలి. వినే, చూచే అసాధారణశక్తులు, గొప్పగుణాలు కలవాడయి ఉండాలి. విధిపై ఈమాన్ (విశ్వాసం) లేనిచో ఈ గొప్ప గుణాలన్ని అల్లాహ్‌లో లేవని అర్థము. విధిపై విశ్వాసానికి కొన్ని నియమాలున్నాయి.

ఇదిగో దాని వివరములు ఈ క్రింది విధంగా వున్నాయి.

1. ప్రపంచ విషయాలన్ని ప్రత్యక్షముకాకముందే అంటే సంభవించకముందే అవి అల్లాహ్‌కు తెలుసును, వాటిని సృష్టించక ముందుగానే విధిని వ్రాసెను.

2. ఏ వస్తువునైనా తలచిన తక్షణమే సృష్టించువాడు అల్లాహ్ అని విశ్వసించవలెను. ఏదైన నిర్మించాలి అని అనుకుంటే వెంటే నిర్మించును. ఏ దాని సృష్టికరణము తగదంటే అది సృష్టించబడదు.

3. అల్లాహ్ తప్ప ఈ సృష్టిలోని (మంచి, చెడు) అంతా ఆయనే సృష్టించినది. అల్లాహ్ పాపాన్ని సృష్టించాడు, దాని యుక్తి ఉపాయము

అల్లాహ్‌కే తెలియును. ఆయన సృష్టిలోని ప్రతి వస్తువు ఏదో ఒక యుక్తి, ఉద్దేశములో హిక్మత్‌తో కూడి యుంటుంది. అతనే అన్ని ఎరుగువాడు, అన్ని ఉపాయములు కలవాడు.

4. ఈ సృష్టిలో ఏ ఒక్కటి అల్లాహ్ నిర్ణయము, ఆయన ఉత్తరువు లేనిదే జరుగదు. సృష్టి ఆయనదే, ఆయన అనుమతి లేనిదే ఏమీ జరుగదు. ఆయన అనుమతి లేకుండా ఏమైనా జరిగినా దాన్ని రద్దు చేయుశక్తి, అధికారము అల్లాహ్‌కే కలవు. అవిశ్వాస వైఖరిని తన దాసులకోసము ఒప్పుకోడు. చెడుపలుకు, చెడుపని చేయమని ఆజ్ఞాపించడు. అవినీతిని ఒప్పుకోడు.

కాని ఈ పాపాలను కొనసాగకుండా చేయడు. ఇందుకు ఏదో ఒక ఉపాయముండును. అది అల్లాహ్‌కే తెలుసును. దీనివలన పరీక్షే ప్రయోజనమని తెలుస్తున్నది. విధి విశ్వాసము యొక్క ప్రయోజనాలలో ఒకటి. అది మనిషి నడవడికకు శక్తి నిస్తుంది. ఎందుకంటే అతనికి తెలుసు జీవన, మరణములు అల్లాహ్ చేతుల్లో మాత్రమే ఉన్నాయని. వేరెవ్వరికీ ఈ శక్తి లేదు. తన జీవిత గడువునుంచి ఒక్క నిముషమును కూడా తగ్గించే శక్తి ఎవ్వరికి లేదు. అలాగే మరణ సమయము ముందు కొచ్చిన ఒక్క క్షణమైనా ఆపే శక్తి ఎవ్వరికీ లేదు.

﴿ فَإِذَا جَاءَ أَجَلُهُمْ لَا يَسْتَأْخِرُونَ سَاعَةً وَلَا يَسْتَقْدِمُونَ ﴾

వారి మరణ సమయము ముందుకొచ్చినప్పుడు ఒక్క గడియ ముందు జరుపుశక్తి లేక ఒక్కఘడియ ఆలశ్యముగా చేసేశక్తి ఎవరికీ లేదు. విధి విశ్వాసము వలన అంతా దైవ వ్రాత ప్రకారమే జరుగునని భావిస్తే, మనసు కుదుటపడును. విధివ్రాతలో లేనిచో ప్రజలందరూ చేరి ఎవ్వరికైనా లాభముగాని నష్టముగాని కలిగించదలచినా కలిగించలేరు. మానవుడు చేసేదంత

ప్రయత్నములే, కాని ఫలితములు అల్లాహ్ చేతిలోనే యుండును. అంతా ఆయన ఇష్టప్రకారమే జరుగును.

ఇంతవరకు మేము కొన్ని విషయాలు వివరించాము. వాటిపై విశ్వాసముంచవలెనని కూడా తెలుసుకున్నాము, అందులోని కొన్ని విషయాలను గమనించలేము, వాటి లక్షణాలను ఎరుగజాలము. ఏమి చేయాలి?

వాటిపట్ల మన ప్రవర్తన ఏమిటి?

## అగోచరములపై విశ్వాసము

కానరాని సృష్టిపై నమ్మకముంచడము ఈ మతపునాదులల్లో ఒకటి. దీనిపై విశ్వాసముంచు శక్తి అల్లాహ్ మనకు ప్రసాదించాడు. అల్లా వ్యక్తిత్వము, ఆయన సుగుణాలు మనిషి తనశక్తుల ద్వారా తెలుసుకోలేడు. తెలివితో ఊహించలేనివి. అల్లాహ్ ఉన్నాడని, ఈ ప్రపంచము, అందులోని ప్రతిదాన్ని పరిపాలించుచున్నాడని మనిషి గమనిస్తున్నాడు.

మానవ జాతికి అల్లాహ్ ప్రసాదించిన బహుమతులలోని పెద్దది, అది కంటికి కనబడకుండా, మనిషి తెలుసుకోనిది అయినను వాటిని అంగీకరించే శక్తిని అల్లాహ్ మనిషికి ప్రసాదించినాడు.

మనలో ఎవ్వరి కంటికి కనబడనిది ఐననూ మనమనసు పూర్తిగా విశ్వసించేది. "ఆత్మ". అది ఉందని పోతూవస్తుంటుందనీ మనందరికీ తెలిసిన విషయమే.

ఒక వేళ గైబ్ (అగోచర విషయాలు) పై విశ్వాసములేకుంటే ఎన్నో ముఖ్యమత విషయాలపై మనిషి విశ్వాసాన్ని పోగొట్టుకోవలసి వుంటుంది.

ఉదాహరణానికి అల్లాహ్, ఆయన దూతలు, పరలోకము వగైరాలపై విశ్వాసాన్ని పోగొట్టుకోవలసి వుంటుంది. అందుకే గైబ్‌పై విశ్వాసముంచడము మిక్కిలి భక్తిగల దాసుల గుణాలలో ఒకటిగా అల్లాహ్ నియమించాడు. ఇదిగో ఈ ఖురాను వాక్యము:

﴿ الٓمٓ ۝ ذَٰلِكَ الْكِتَابُ لَا رَيْبَ فِيهِ هُدًى لِّلْمُتَّقِينَ ۝ الَّذِينَ يُؤْمِنُونَ بِالْغَيْبِ وَيُقِيمُونَ الصَّلَاةَ
وَمِمَّا رَزَقْنَاهُمْ يُنفِقُونَ ۝ ﴾

ఆ పుస్తకము (ఖురాను)లో ఎలాంటి సందేహము లేదు, భయ భక్తులు గల వారికి మంచి దారి చూపును. వారు గైబ్‌పై విశ్వాసముంచెదరు. నమాజు చదివెదరు. మేము వారికిచ్చిన ధనమును ధర్మరీతిగా ఖర్చుపెట్టెదరు.

*- ఖుర్ఆన్ : బఖర - 2, 3*

గైబ్‌పై నమ్మకముంచుటకు గొప్ప ఆధారము అల్లాహ్ (త)నే. ఈ కానరాని వస్తువులు గురించి తన ప్రవక్తల ద్వారా తెలిపెను. కావున వాటిపై విశ్వాసము లేని వారు అల్లాహ్, మరియు, అతని ప్రవక్తలు చెప్పినది నిజంకాదని ఎదిరించువారు అని అర్థము.

●●●

# షరీఅత్ (ఇస్లామియ) చట్టము

షరీయత్ మతముకు సంబంధించినది. దాన్ని అనుసరించడమంటే అల్లాహ్‌ను ఆరాధించడము. ఆరాధన అనగా అల్లాహ్ ఆజ్ఞకు తలవంచుట, మాటవినుట, ఆయన నిషేధించిన విషయాల నుంచి దూరమగుట అని, అల్లాహ్ మనకోసము పంపిన ఆచారములన్నిటిని అనుసరించమని ఆజ్ఞాపించాడు.

﴿ اتَّبِعُوا مَا أُنزِلَ إِلَيْكُم مِّن رَّبِّكُمْ ﴾

﴿ وَأَنَّ هَٰذَا صِرَاطِي مُسْتَقِيمًا فَاتَّبِعُوهُ ۖ وَلَا تَتَّبِعُوا السُّبُلَ فَتَفَرَّقَ بِكُمْ عَن سَبِيلِهِ ۚ ﴾

(మీపై విధించబడిన సందేశాలన్నింటిని అనుసరించి నడుచుకోండి. ఇదే సరైన (న్యాయమైన) బాట, దాని మీదనే నడుచుకోండి. వేరే దారులవెంట పోకండి, అవి మిమ్మలను పెడదారి పట్టించును.)

మానవజాతికి కావలసినవన్నింటిని అల్లాహ్ ఖురానులో వివరించినాడు. వాటిపూర్తి వివరాలు అల్లాహ్ తన ప్రవక్త (సల్లం) గారికి తెలిపాడు. ఈ విషయాలన్నింటిని ప్రవక్తగారి నుంచి విని అవి భద్రపరచబడ్డాయి.

మరియు పుస్తకములలో వ్రాయబడ్డాయి. ఇలాంటి విషయాలను సంగ్రహంగా ఇక్కడ తెలుపుతున్నాము.

## 1. దీన్ (మతము)

అల్లాహ్ (తా) మత చట్టములను సృష్టించెను. మతవిషయాలను సరిదిద్దుకొనుటకు, తప్పుడు దారి నుంచి తొలగించి వారిని కాపాడుటకు దివ్య గ్రంథములను దింపెను. మనుషుల నిజదృష్టికి ఎదురయ్యే అడ్డంకులు

తొలగించుటకు, వారు దారితప్పి, తనమతము నుంచి ముఖము తిప్పుకొని ఇతర దేవుళ్ళను ఆరాధించినందుకే వారిపై జిహాద్ (ధర్మ పథ అభివృద్ధికై పోరాటము) ను నియమించెను.

## 2. తెలివితేటలు

మానవుని తెలివితేటలకు రక్షణ ఇస్లాంలో కలదు. తెలివిని వృధాచేసి దాన్ని కప్పిపెట్టి మనిషిని తప్పుదారిలో పడదోసే వాటన్నిటిని రద్దుచేయుటకే ఇస్లాం అవతరించినది. ఇలాంటి ప్రసక్తిగల ఏవస్తువైన భుజించు ఆహారముగాని స్వీకరించు పానీయములు గాని వాటిని ఇస్లాం రద్దు చేసినది.

﴿ إِنَّمَا الْخَمْرُ وَالْمَيْسِرُ وَالْأَنصَابُ وَالْأَزْلَامُ رِجْسٌ ﴾

సారాయి (మత్తు పదార్థములు) జూదము, విగ్రహాల (పూజ) అంబుల ద్వారా జోశ్యము తెలుసుకొనుట ఘోర పాపములు. (అల్ మాయిదా)

## 3. ప్రాణ రక్షణ

ప్రాణమునకు నష్టము కలిగించే ప్రతిదాన్ని నిషేధించుటకే ఇస్లామ్ వచ్చినది. కనుక మనిషి తనను తాను చంపుట గాని ఇతరుల ప్రాణానికి హాని కలిగించుట గాని తగదు. అలాగే ఇతరులను చంపుటగాని, లేక వారి ప్రాణాన్ని బలహీనపరిచే ఏదైనా పనిచేయడము గాని వలదు. ఇందుకే మానవ ప్రాణరక్షణ కొరకు ఖిసాస్ (ప్రాణానికి ప్రాణం, దెబ్బకు దెబ్బ) దండన నియమించబడింది. ఒక దుర్మార్గుని ప్రాణము తీయుట వానిపై కరుణ చూపుట కన్నా మంచిది. వాన్ని వదలిపెట్టినచో హత్యల సంఖ్య పెరుగుతూ పోవును. అలాంటి

మహాపరాధిపై కనికరము ఎందుకు? అపరాధమునకు గురియైన వ్యక్తి (పీడితుని) బంధువుల మీద ఎందుకు కరుణ చూపకూడదూ?

## 4. ధనము – సంపద

ధాన్యములు పేకరించడము, ధనము సంపాదించడము, దాన్ని కాపాడటము, ఇస్లాం కోరే విషయమే. అలాగే దాన్ని చెడ్డదారులలో ఖర్చుపెట్టి వృధాచేయడము ఒప్పుకొనబడదు. మరి అనుమతించబడిన వస్తువులలో కూడా మితిమీరి ఖర్చుపెట్టకూడదు. దీన్ని నిషేధించడానికే ఇస్లాం వచ్చినది.

﴿ وَكُلُوا وَاشْرَبُوا وَلَا تُسْرِفُوا ﴾

తినుము, త్రాగుము, ఇందులో మితిమీరి ప్రవర్తించకుము. మనిషికి తన ధనము మీదనే హద్దు మీరి ప్రవర్తించుట చెల్లని విషయమైతే, ఇతరుల సొమ్ము వారి ఇష్టము లేకుండా తీసుకోవడము ఇంకా చెల్లని విషయము.

కనుక ధన విషయములో మితిమీరడము చట్టరీత్యా ఒప్పుకొనబడదు. అందుకే ప్రజల ధన రక్షణ కొరకు ఇస్లాం దొంగ చేయి నరకాలన్నది. వడ్డీని నిషేధించినది.

## 5. ఆత్మగౌరవము

ఆత్మగౌరవమును కాపాడుటకే ఇస్లాం అవతరించినది. తననుతాను, లేక ఇతరులను అగౌరవపరిచే హక్కు ఎవ్వరికీ లేదు. ప్రజలు తన గౌరవాన్ని కాపాడునటులే, వారి వద్ద దానికి ఎంత పెద్ద విలువ యున్నదో అలాగే ఇస్లాం కూడా దాన్ని కాపాడినది.

పై వివరించిన విషయాలను కాపాడుటకే 'షరీఅతే ఇస్లాం' అవతరించిన విషయాలు ఇదివరకే తెలుసుకొన్నాం. వీటిని నిరూపించడమేలాగా? ఇస్లాం ఆచారములకు మూలాధారములు తెలుసుకోవడము అతిముఖ్యము. కనుక దాని వివరాలు తెలియచేయుచున్నాము.

● ● ●

# షరీఅత్ (ఇస్లాం) మూలాధారాలు

1. ఖురానే కరీం (దివ్య ఖురాను)

2. దైవప్రవక్త సూక్తులు (హదీసులు). ఇవి ఖురాను వాక్యాలను వ్యాఖ్యానించును. వాటిని వివరించును.

ఈ రెండు (ముఖ్య) ఆధారములు, వీటి నుంచి ఆచారములు నియమాలు, పొందే విధానము తెలుసుకొనుటకు మతగురువులు చాలా శ్రమపడ్డారు.

షరీఅతె ఇస్లాం చిట్టచివరి మతము. అందుకే దాని మూలగ్రంథములు ప్రతి కాలమునకు, ప్రతి దేశమునకు సరిపడు రీతిలో అవతరించినాయి. కాబట్టి వాటి వెలుగులో ఫుఖహా[1] (షరీఅత్‌వేత్తలు) నిర్ణయించిన ఆజ్ఞలలో వారి వారి అవగాహనా శక్తుల వలన ఆయా ఆజ్ఞలలో కొంత తేడా ఏర్పడింది. ఇలాంటి ఆజ్ఞలే మతభాషలో "ఫిఖహ్" అనబడును.

ఇలాంటి జ్ఞానము, గొప్ప విద్య అత్యధిక శిష్యులుగల పెద్ద షరీఅత్‌వేత్తలు నలుగురు. వారిపేరిట నాలుగు ఫికహ్‌లు (మతశాఖలు) ఏర్పడినవి. వారిపేర్లు ఈ ప్రకారంగా ఉన్నాయి.

1. ఇమామ్ అబూహనీఫా

2. ఇమామ్ మాలిక్

---

1 ఫుఖహా బహువచనము. ఫకీహ్ ఏకవచనము. అనగా మత విద్వాంసులు జరుగు విషయాలు కష్టసమస్యలకు పరిష్కారం ఖురాను, హదీసు వెలుగులో వెతికి చట్టాలను నిర్ణయించేవారు.

3. ఇమామ్ షాఫయి

4. ఇమామ్ అహ్మద్‌బిన్ హమ్బల్

ఖురాను, హదీసుల అర్థము తెలియనివారు, వాటిని గ్రహించు శక్తిలేనివారు, వాటిద్వారా దైవ ఆజ్ఞను పొందలేనివారు. ఈ నాలుగు ఫికహాలలో ఏదో ఒకటి గాని, లేక నమ్మదగ్గ ఏ ఇతర ఫికహానైనా అనుసరించి నడుచుకొనవచ్చును.

●●●

# అల్‌జిహాద్ : ధర్మపోరాటం

ఇస్లాంను కాపాడుటకు, ప్రజలందరికీ ఇస్లామ్‌ను తెలియపరచుటకు, దాన్ని ఎదిరించువారితో పోరాడుటకు అల్లాహు (తా) జిహాద్(ధర్మ పోరాటము)ను అనుమతించాడు.

దీనివలన ప్రజలు, బానిస బ్రతుకు నుంచి రక్షణ పొందెదరు. దేశనాయకులు, మత గురువులు, సమాధులు, చెట్లు, రాళ్ళు రప్పల, శిలల పూజ నుంచి ప్రజలను కాపాడుటకు జిహాద్ నిర్ణయించబడినది. ఇలాంటివారు మతాన్ని సత్యవెలుగు నుంచి తొలగించి అంధాకార, జ్ఞానహీనత మబ్బులలో జీవించెదరు. వీరిని ఒక్క అల్లాహ్ ఆరాధనలో ఉంచుటకు, మరియు ప్రజల ఆరాధన నుంచి తొలగించి ప్రజల పరిపాలకుని ఆరాధించుటకు ప్రపంచ కష్టాలనుంచి ప్రజలను రక్షించి, ఇరు లోకాల సుఖము పొందుటకు జిహాద్ నిర్ణయించబడింది.

ఇంతవరకు వివరింపబడిన ఇస్లాంను దాని సూత్రాలను తెలుసుకుంటిమి. ఆ సూత్రాలను వ్యక్తిపరంగాను కొన్ని సామాజికంగానూ పాటించవలెను.

## హక్కులు

సమాజములోని ప్రతి వ్యక్తికి ఇతరులపైన కొన్ని హక్కులు కలవు. అలాగే వారిపై ఇతరులకు కొన్ని హక్కులు గలవు. ఇలాంటి హక్కులు ఈ క్రింద వివరించబడిన 4 రకాలుగా యుంటాయి.

1. అల్లాహ్ హక్కులు
2. ప్రాణ హక్కులు

3. దాసుల హక్కులు

4. తన క్రింద పనిచేయువారి హక్కులు, బానిస హక్కులు

ప్రతి ముస్లిము ఈ నాలుగు రకాల హక్కులను బాగుగా తెలుసుకొని మనస్ఫూర్తిగా నీతి, నిజాయితీలతో ఆ హక్కులను నెరవేర్చవలెను. ఇస్లామీ షరీఅత్(మతచట్టాలు) ఈ అన్ని రకాల హక్కులను విడివిడిగా వివరించినది. వాటిని నెరవేర్చు విధానలు తెలిపెను. వీలైనంతవరకు వాటిని నెరవేర్చుటలో ఎలాంటి పొరపాటు జరగకుండా అవి సహాయపడును.

●●●

# అల్లాహ్ హక్కులు

మనపై అల్లాహ్‌కు గల హక్కులలోని మొదటి హక్కు. ఈమాన్ (అల్లా పై విశ్వాసము) తరువాత ఆరాధనను అల్లాహ్ ఒక్కడికే ప్రత్యేకించడము. అనగా ఒక్క అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించుట. అందులో ఎవ్వడు భాగస్తుడు కాలేడు. అల్లాహ్ తప్ప మరెవ్వరు, ప్రభువు, పరిపాలించు వాడు లేనేలేడు. కలిమయె తయ్యిబా ("లా ఇలాహ ఇల్లల్లాహు") పై విశ్వాసము ద్వారా ఈ హక్కులను నెరవేర్చవచ్చును.

అల్లాహ్ హక్కులలోని రెండవ హక్కు అల్లాహ్ దగ్గర నుంచి అవతరించిన ప్రతి సందేశమును, దారిచూపు విషయమును పూర్తిగా విశ్వసించి, ఆయన ప్రవక్త హజరత్ ముహమ్మద్ (సల్లం) వారి అడుగు జాడలలో నడుచుకొనవలెను. "ముహమ్మద్ రసూలుల్లా" అనే వాక్యమునకు ఇదే అర్థము. ఈ వాక్య వివరాలు ఇదివరకే తెలుపబడ్డాయి.

మూడవ హక్కు అల్లాహ్ విధేయత (మాట వినడము). ఆయన దివ్య గ్రంథము ఖురానెమజీద్ తెలిపి వివరించిన సందేశాలు. వాటిని ఆయన ప్రవక్త హ॥ ముహమ్మద్ (సల్లం) నిర్ణయించిన చట్టాలననుసరించి పోవటముతో ఈ హక్కులు నెరవేరును.

అల్లాహ్ హక్కులలోని నాల్గవది. మనిషిపై అల్లాహ్ విధించిన ఫరజులు (విధులు), వాజిబులు (అంటే తప్పక చేయవలసిన పనులు) నిర్వహించుట. ఈ హక్కును నెరవేర్చుటకై మనిషి తన కోరికలను ఇతరులతోగల సంబంధాలన్నింటిని తాత్కాలికంగా బలిచేయవలెను. ఉదాహరణానికి :

మానవుడు నమాజు చేయునపుడు, లేక ఉపవాసమున్నప్పుడు తన ఆత్మ కోరికలను చాలా వరకు బలి ఇస్తాడు. అలాగే నమాజుకు గాను తొందరగా నిద్దురలేయుట, చల్లని నీటితో వుజూ చేయుట ప్రతిసారి ముఖ్యమైన పనులు విడిచి పెట్టుట వంటి కార్యములు జరుగును. ఉపవాసమునకుగాను మానవుడు ఆహారము(తిండి), నీళ్ళు దిలిపెట్టును. ఒకనెల వరకు మనసును కట్టుబాటులో ఉంచునటువంటి క్లిష్ట పరిస్థితి ఏర్పడును.

జకాతు[1] ఇచ్చునప్పుడు ధనము మీద గల ప్రేమకన్నా అల్లాహ్ మీదున్న ప్రేమను గొప్పగా భావించబడును.

హజ్(కాబాయాత్ర) చేయునపుడు ప్రయాణ అసౌకర్యాలు, కష్టాలను భరించి డబ్బును ఖర్చుపెడతాడు భక్తుడు. బ్రతుకుదెరువు-వ్యాపార పనులను వదిలి, తన భార్య బిడ్డలకు దూరముగా పోవును.

జిహాద్ (ధర్మయుద్ధం) చేయువాడు ప్రాణాన్ని, ధనాన్ని బలిచేయును. కేవలం అల్లాహ్ కోసమే తన ప్రాణాన్ని అర్పించును. ఈ విధంగా అల్లాహ్ హక్కులు నెరవేర్చుటకు మనిషి రకరకాల త్యాగాన్ని భరించుతాడు. డబ్బును ఖర్చుపెట్టుకుంటాడు. ఖుర్బాని జంతువలను అర్పించుకుంటాడు.

అల్లాహుతాలా మనకు కష్టము శ్రమ కలుగకుండా తన హక్కులకు గాను కొన్ని హద్దులు నిర్ణయించాడు.

---

1. జకాత్ అంటె పొదుపు చేసిన డబ్బు లేక ఇతర ధన ధాన్యాలు, ఆవులు, గొర్రెలు, పాడిపంటలు మొదలైన నిసాబ్(ప్రకటించిన హద్దువరకు)యున్నచో షరీఅత్ నియమించినరీతిలో దానము చేయుట.

ఉదాహరణానికి : నమాజునే తీసుకోండి, దాన్ని నెరవేర్చుటలో అల్లాహుతాలా మనవులకు కష్టము కలిగేటట్లు చేయలేదు. సులభ పద్ధతినే ఉద్దేశించాడు. ఒకవేళ (వుజూకుగాను) నీళ్ళు దొరకలేదు, లేక మీరు అనారోగ్యంగా ఉన్నారు అనుకోండి. అపుడు శుద్ధమైన మట్టితో "తయమ్ముమ్[1]" చేయవచ్చును.

ప్రయాణములో ఉన్నపుడు నమాజులు ఖస్ర్ (4 రకాతులు గల నమాజు 2 రకాతులుగా తగ్గించి) చేయవచ్చును.

అనారోగ్యంగా ఉన్నప్పుడు కూర్చునిగాని, పడకస్థితిలో గాని నమాజు చేయవచ్చును. అలాగే నమాజులో చదవ వలసిన ఖురాను సూరాలు చాలా సమయాన్ని కోరవు. మీరు ఒంటరిగాను, మీ మనసు ప్రశాంతముగాను ఉన్నప్పుడు సూరమే బఖరా, ఆలెఇమ్రాన్, నిసా వంటి పెద్దపెద్ద సూరాలుగాని ఖురానులోని పెద్ద భాగాలుగాని చదువవచ్చును. కాని మీరు పేష్ఇమామ్ (నమాజు చదివించే గురువు) గా వుండి, మీ వెనుకనున్న వారు పొడుగాటి సూరాలను భరించే స్థితిలో లేనప్పుడు నమాజు పొడిగించి చేయకుండా తొందరగా ముగిసే రీతిలో (సంక్షిప్తంగా) చేయమని షరీఅతె ఇస్లామ్ కోరుతుంది.

మానవుడు ఏ పుణ్యపనులు చేసినచో అల్లాకు ఇష్టమగును? అలాగే ఫరజు నమాజుల తరువాత నఫిలు[2] నమాజుల ద్వారా అల్లాను మరికొంత దగ్గర చేరవలెను. కాని విశ్రాంతికి, నిద్దురకు దూరమయి, డబ్బు సంపాదించే

---

1. అనగా రెండు హస్తములు భూమి మీద తట్టి ముఖానికి రాసుకొనవలెను (మసాచేసుకోవలెను). అలాగే మరోసారి రెండు హస్తములు భూమ్మీద తట్టి మోచేతివరకు మసాచేసుకోవలెను.

2. నఫిలు ఆరాధన అంటే అదనంగా ఇచ్ఛికంగా చేసే ఆరాధన.

సమయములలో నఫిల్ నమాజులు చేసుకుంటూ యుండుట అల్లాహ్‌కు ఇష్టములేదు.

అల్లాహ్‌కు అయిష్టము : అలాగే జీవిత అవసరాలన్నిటికి దూరమయి మనపై గల మానవ హక్కులకు లోటు కలిగించి నఫిల్ చేయమని అల్లాహ్ కోరలేదు.

రోజా (ఉపవాసము) విషయములో కూడా అల్లాహ్ చాలా సులభ పద్ధతిని ఏర్పరిచాడు. గమనించండి, సంవత్సరానికి ఒక్క నెల మాత్రమే ఉపవాసముండమని ఆజ్ఞాపించాడు. అయినా అనారోగ్యము లేక ప్రయాణ పరిస్థితులలో రమజాన్ నెల గడచిన తరువాత కూడా ఉండవచ్చును. అలాగే ఉపవాసమునకు నిర్ణయించబడిన సమయంలో ఒక్క క్షణము కూడా పెంచబడదు.

ఉపవాసము ఉండాలనుకున్న వ్యక్తి రాత్రి వేళ నుంచి ఉదయం నల్లిదారము, తెల్లదారము మధ్య తేడా తెలిసే సమయము వరకు తినుట, త్రాగుటకు అనుమతి కలదు. తరువాత సూర్యాస్తమయం అయిన వెంటనే ఎలాంటి ఆలశ్యము లేకుండా ఉపవాసము విడిచి పెట్టవలెను.

రమజాను నెల రోజాలతో పాటు దాసులు నఫిలు రోజాలు కూడా ఉంటే అల్లాహ్‌కు ఇష్టము. కాని ఎల్లప్పుడు రోజాలుండటము వలన చేసే పనులకు హాని కలిగించుకుని శరీరాన్ని బలహీనపరచుట కూడా అల్లాహ్‌కు అయిష్టమైనదని గమనించవలెను.

జకాతు ఇవ్వమనైతే ఇస్లాము కోరింది. అందుకే చాలా చిన్న మొత్తాన్ని ఇందుకు నిర్ణయించినది. అదియు నిసాబ్(హద్దు) ప్రకారము డబ్బు, సొమ్ము ఉంటేనే. ఇంతకు మించి అల్లాహ్ కొరకు ఖర్చుబెట్టినను సంతోషిస్తాడు. కాని

అందువలన తన ప్రాణానికి, కుటుంబ సభ్యులకు లోటు కలిగించి త్యాగము చేయడము అల్లాహ్‌కు నచ్చదు. ఉన్నదంత దాచిపెట్టి జీవితాంతము అగోరించడము కూడా మంచి పనికాదు. అయినను ఈ విషయములో హెచ్చుతక్కువలకు మధ్య దారిన నడుచుకోవలెను. అంటె పిసినారితనానికి మితిమీరి ఖర్చుపెట్టుటకు మధ్య గల రీతిలో జీవనం గడపవలెను.

ఇకహజ్ (కాబా యాత్ర) విషయాన్ని గమనించండి. ముస్లిములందరిపైన హజ్ ఫరజ్ చేయలేదు. మక్కాకు ప్రయాణం చేసి అక్కడ ఉండవలసిన దినాల ఖర్చులు భరించి, ప్రయాణ అసౌకర్యాలను సహించి, రాకపోకల ఖర్చు భరించే శక్తిగల ప్రజలకే హజ్‌ఫరజ్ (విధి) చేయబడినది.

అదియు జీవితంలో ఒక్కసారి మాత్రమే 'హజ్' చేయమని దేవుడు ఆజ్ఞాపించాడు. దారి పరిస్థితులు అపాయకరంగా ఉన్నను; అందుకు సరిపడు పైకము లభ్యము కాకున్ననూ ఈ హజ్ సౌకర్యాలు కూడివచ్చే సమయము వరకు ప్రయాణము ఆపివేయవచ్చును.

అలాగే హజ్ చేయువాడు తల్లిదండ్రుల అనుమతి పొందవలెనని ఇస్లామ్ కోరింది. ఎందుకంటే వారు తమపనులు చేసుకోని స్థితి, ముసలి తనములో సేవ సత్కార్యాలు కోల్పోయి, చూచేవారు లేక బాధపడతారు.

చూశారా! అల్లాహ్ (త) తన హక్కుల జాబితాలో కూడా ఇతరుల హక్కులకు ఎంత ప్రాముఖ్యత కలిగించాడో!

ఇక జిహాద్ (ధర్మపోరాటం) విషయమంటారా. నిజమే ఇందుకు భక్తుడు చాలా పెద్ద త్యాగాన్ని చేస్తాడు. తన ప్రాణాన్ని ధనాన్ని బలిస్తూ, అలాగే ఇతరుల ప్రాణాల, ధనాలను కూడా అల్లాహ్ ప్రసన్నత పొందుటకు అర్పిస్తాడు.

అయినను తప్పని పరిస్థితిలో ఇంకే మార్గము లేకుంటేనే శత్రువుని చంపమని అల్లాహ్ ఆజ్ఞాపించాడు. వయసు మళ్లినవారు. స్త్రీలు, పిల్లలు, బాల్యవయసులో నున్నవారు, గాయపడ్డవారు వగైరాలపై దండెత్తకూడదని ఇస్లామ్ ఆదేశించినది. తప్పుదారిలో ఉండి పోరాడే శక్తిగల వారితోనే పోరాడవలెను.

శత్రువుల సరిహద్దులలో అనవసరంగా, ఏ ముఖ్య కారణము లేక నాశనానికి పాల్పడకూడదు. విజయం పొందిన తరువాత శత్రువులకు న్యాయము చేయవలెను. అన్యాయమునకు దూరముగా ఉండవలెను. చేసిన ఒప్పందాల ప్రకారము వారి హక్కులు పూర్తిగా ఇవ్వాలి.

యుద్ధ సమయములో శత్రువులు చేతులు దించి చెడును అభినందించక, సత్యాన్ని వ్యతిరేకించక పోరాటాన్ని విరమించినచో వారితో పోరాడకూడదు. ఈ విషయాల ద్వారా మనకు తెలుస్తున్నదేమంటే అల్లాహ్ తన హక్కు నెరవేర్చుటకు ఈ ఒక్క త్యాగాన్ని మాత్రము తప్పని పరిస్థితులలో చేయమనికోరాడు[1].

---

1. కాని అల్లాహ్ పంపిన ఇస్లాం మతము మంచికి, శాంతికి, భద్రతకు మారుపేరు. చెడు, వినాశము, అహింస, మోసము, ద్వేషము, దౌర్జన్యముల సరిహద్దుల దగ్గరకు కూడా పోవద్దని ఇస్లాం మానవాళికి బోధిస్తుంది.

# వ్యక్తిగత హక్కులు (PERSONAL RIGHTS)

హక్కులలో రెండవ రకమైనది వ్యక్తిత్వ హక్కులు. ఇతరులకు చేసే అన్యాయము కన్నా ఎక్కువగా మనిషి తనకు తానూ చేసుకున్న అన్యాయమే పెద్దది. ప్రతివాడు తన ప్రాణమును అన్నిటికంటే గొప్పగా భావించును. తన ప్రాణానికి తానే శత్రువుగా వుండే వ్యక్తిని ఇదివరకు నేనెన్నడూ చూడలేదు. ఈ విషయమై మీరు దీర్ఘంగా ఆలోచిస్తే మీకే బాగా తెలుస్తుంది.

మానవునిలోని పెద్ద లోపము ఏమిటంటే వాడు తన కోరికలకు పూర్తిగా లొంగిపోతాడు. దానివలన అతనికి ఏ లోటు కలిగినా కలవరపడడు. ఈ లోటు అతనికి తెలిసినా తెలియకున్నా ఒకటే.

గమనించండి! ఒక వ్యక్తి త్రాగుడు, మత్తుపదార్థాలకు అలవాటుపడి వాటికి బానిసై పోతాడు. కళ్ళు మూసుకుపోతాయి. ఏమియును అగుపించదు. అందువలన అతని ఆరోగ్యము, ధనము, ఆత్మగౌరవమునకు కలుగు ఘోర నష్టాలకు లోనౌతాడు.

అలాగే ఒకడు తన కోరికలకు బానిస అయినపుడు వానివలన జరిగే పనులు సమాజ నాశనానికి దారితీస్తాయి.

పై రెండు విషయాలు ఉదాహరణంగా తెలిపాము. కాని మానవ జీవితములో మితిమీరిన పనులు చాలావరకు అప్పుడప్పుడు చూస్తునే ఉంటాము.

షరీఅతె ఇస్లామ్ మనిషి మంచితనాన్ని, సౌభాగ్యాన్ని కోరుతుంది. ఈ హదీసు ఈ సత్యాన్ని ఇలా ప్రకటించింది :

నీ ప్రాణానికి నీపై కొన్ని హక్కులున్నాయి. (వాటిని తీర్చవలెను) మనిషికి నష్టము కల్గించే ప్రతిదాన్ని షరీఅత్ రద్దు చేస్తుంది. సారాయి, గంజాయి, అఫీము వంటి మత్తు పదార్థాలు వాడకూడదు. అలాగే మరణించిన జంతువు[1], రక్తము, పంది మాంసము, విషజంతువులు, క్రూరమృగములు, హీనమైన జంతువుల మాంసమును ఇస్లాం నిషేధించినది. ఇవన్నియు మనిషి ఆరోగ్యమును, వాని అలవాట్లను, జ్ఞాపకశక్తులు ఆత్మబలాలను చెరుచును.

ఇస్లాము మతము మన కోసము మంచివి, లాభదాయకమైన వస్తువులను వాడమని అనుమతించినది. అందుకే ఈ విధంగా ఇస్లామ్ చెప్పినది :

(ఓ మానవుడా) పైన వివరించబడిన వాటిని ఉపయోగించి నీ శరీరాన్ని పాడుచేసుకోవద్దు, దానికి నీపై కొన్ని హక్కులు కలవు.

నగ్నత్వము, వస్త్రహీన పరిస్థితిని ఇస్లామ్ నిషేధించినది. అల్లాహ్ ప్రసాదించిన దుస్తులు ధరించి సుందరంగా జీవితాన్ని గడపమని కోరుతుంది. ఏ శరీరభాగములైతే ఇతరులకు కనపడకూడదో కనపడినా మనసు అసహ్యించునో అవి ఎల్లప్పుడు దాగివుండడము ఆవశ్యమని ఇస్లామ్ చెప్పినది.

కష్టపడి పనిచేయమని, బాగా సంపాదించమని ఇస్లామ్ ఆజ్ఞాపిస్తుంది. మానవునికి ఈ విధంగా చెపుతుంది.

పనిపాట చేయకుండా (చేతులు ముడుచుకొని) ఇంట్లోనే కూర్చోవద్దు.

---

1. జిబహ్ చేయకుండా మరణించిన జంతువు (ముర్దార్).

ఇతరులను అర్థిస్తూ చేయి చాపకూడదు. వారిపై ఆధారపడకూడదు. నీ ప్రాణాన్ని ఆకలికి అప్పగించకూడదు. అల్లాహ్ నీకు ప్రసాదించిన శక్తులను ఉపయోగించుము.

డబ్బు సంపాదనకు అనుమతించిన విధానాలన్నిటిని ఉపయోగించుము. మానవుడు తన ప్రేమ, శరీర కోరికలను అణచివేయమని ఇస్లామ్‌కోరదు. పెళ్ళి చేసుకొని కామకోర్కెలను తీర్చుకోమని ఆజ్ఞాపించినది. ఆత్మను బలహీనపరచి సుఖ సంతోషాలకు, వినోద జీవితానికి దూరమయి బ్రతక కూడదని ఇస్లామ్ కోరుతుంది. వానికి ఈ ప్రకారంగా తెలుపుతున్నది :

ఓ మానవుడా! నీవు నీ ఆత్మశక్తిని పెంచుకున్ని అభివృద్ధి చేసుకొని అల్లాహ్‌కు దగ్గర కావాలని పరలోక విజయము సాధించాలని అనుకుంటే ప్రపంచాన్ని వదులుకోనవసరములేదు. సన్యాసము పుచ్చుకోనవసరమూ లేదు. ఈ ప్రపంచములోనే యుంటూ అల్లాహ్‌ను స్మరిస్తూ ఆరాధించవలెను. జీవిత రుచులు అనుభవించవచ్చును. సిరిసంపదలతో కూడా సుఖపడవచ్చును. కాని పాపాల నుంచి దూరమయి, అల్లాహ్ బాటపై నడిచి ఇస్లాం చట్టాలను ఆచరించాలి. ఇదే సర్వలోకాలలో విజయాన్ని సాధించడానికి, సౌభాగ్యము పొందడానికి గొప్పదారి.

ఆత్మహత్యను ఇస్లామ్ నిషేధించినది. అది శ్రేయస్కరముకాదని ఇస్లామ్ తెలిపినది. మనకు ప్రసాదించబడిన ఈ ప్రాణం కేవలం అల్లాహ్‌కే సొంతము. అది మన దగ్గర పదిలంగా ఉంచబడినది.

నిర్ణీతకాలము వరకు నీవు దాంతో ఉపయోగం పొందవచ్చును. దానితో చెలగాటమాడుటకు లేక నీ చేతులతో నీవే నీ ప్రాణాన్ని అంతము చేయుటకు ఇవ్వబడలేదు.

# మానవ హక్కులు (HUMAN RIGHTS)

ఇస్లాంమతము ఆత్మ, శరీర హక్కులు నెరవేర్చమని ఒక ప్రక్క మనిషిని ఆజ్ఞాపించింది. అలాగే మరొ ప్రక్క తాను అనుభవించడానికి సృష్టిలోని ఇతర దాసుల హక్కులకు హానికలిగించవద్దని కోరినది. ఒకవేళ ఈ విధంగా మానవుడు తన ఆశలు, కోరికలు నెరవేర్చుకున్నట్టయితే వాడు తన మనసును అశుద్ధి చేసి ఇతరులకు హాని కలిగించిన వాడగును. అందుకే దౌర్జన్యము, దొంగతనము, లంచగొండితనము, అవినీతి, నమ్మకద్రోహము, మోసము, వడ్డీ వంటి చెడులను ఇస్లామ్ నిషేధించినది.

వీటివలన మనిషికి కలిగే లాభము ఇతరులకు నష్టము కలిగించవచ్చును. ఇవన్నీ ఇతర ప్రజలకు (దైవదాసులకు) నష్టాన్ని కల్గించును. అందుకే అన్ని విధములైన జూదములు ఇస్లాంలో నిషేధించబడినవి. వీటివలన కలిగే లాభము వేలాదిమంది నష్టముపై ఆధారపడి వుంటుంది. అలాగే వ్యాపారాల (ధనవిషయాల)కు సంబంధించిన మోసము, వంచన, దగాలో కూడినవి, కాబట్టి నిషేధించబడినవి. వాటివలన నష్టము వాటిల్లే అవకాశము కలదు. అవినీతి, కుట్ర, అల్లర్లు, హత్య వంటి ఘోర పాపములనూ ఇస్లాం రద్దుచేసినది.

కావున మనలో ఏ ఒక్కడు ఇతరులను హత్యచేయకూడదు. అలాగే ఇతరుల డబ్బు దోచుకోడానికి లేక తన కోరిక నెరవేర్చుకోవడానికి వారికి ఎలాంటి హాని కలిగించరాదు. వ్యభిచారమును కూడా షరీఅతె ఇస్లామ్ హరాం చేసినది. ఈ పనులన్నియు ఒక ప్రక్కమనిషి ఆరోగ్యము, గుణాలను చెరుచును. మరోప్రక్క సమాజములో చెడు, అగౌరవము, హీనస్థితిని సృష్టిస్తాయి. అలాగే అపాయకరమైన వ్యాధులకు దారి తీస్తాయి. కుట్ర, అధర్మము కలిగించును.

ఇంకా మానవత్వ సంబంధాలలో తేడా కలిగించును. నాగరికత, సంస్కార పునాదులను కదలించివేయును.

ప్రజల జీవితముపై ఇస్లాము ఈ నిబంధన విధించింది: ఇతరుల హక్కులు అపహరించబడకూడదని, ఏ కొరత కలుగ కూడదని, ప్రాణశరీర హక్కులను పూర్తిగా నెరవేర్చమని ఇస్లాం ఆజ్ఞాపించినది. మానవ సంస్కృతి అభివృద్ధి చేయుటకు ఒక వ్యక్తి రెండవ వ్యక్తికి నష్టము కలిగించకూడదనే విషయమే సరిపోదు. ఇందుకు మనుషులందరు సహకరించాలి. తమ సంబంధాలను కాపాడుకుని ఒకరికొకరు మంచికోసము సహకరించాలి. సమాజ సుఖక్షేమాలకు సహాయపడాలి. ఈ విషయమయి ఇస్లామ్ కొన్ని సూత్రాలను నిర్దేశించినది. వాటిని సంక్షిప్తంగా ఇక్కడ మీకు తెలియచేయుచున్నాము.

1. మానవ సంబంధాలు కుటుంబ జీవితములో ఆరంభమవుతాయి. కనుక కుటుంబ జీవితము గురించి కొన్ని విషయాలు తెలుసుకోవాలి.

సాధారణంగా భార్య, భర్త, వారి పిల్లలతో కూడిన దాన్ని కుటుంబము అని అంటారు. ఈ కుటుంబమునకు ఇస్లాము విధించిన పునాది ఏమిటంటే కుటుంబానికి సరిపడు రీతిలో డబ్బు సంపాదించే బాధ్యత పురుషుని (భర్త)పై కలదు. వారందరి అవసరాలను తీర్చి వారిని కాపాడేవాడు కూడా అతడే. ఆ తరువాత భార్య బాధ్యత ఏమిటంటే భర్త సంపాదించిన డబ్బుతో ఇంటి అవసరాలను చక్కబెట్టుకోవాలి. భర్తకు, పిల్లలకు వీలైనంత సుఖాన్ని కలిగించాలి. పిల్లల పెంపుదలకు, వారిని తీర్చిదిద్దడములో బాగా శ్రద్ధ వహించవలెను.

ఇక పిల్లల బాధ్యతలు ఏమిటంటే వారు తల్లితండ్రుల మాట వినవలెను. వారిని గౌరవించవలెను. వారి వయసు పెరిగే కొద్ది సేవ చేయవలెను. కుటుంబ

పద్ధతి మంచితనము, సౌభాగ్యము వంటి పద్ధతులపై నిలిచి యుండాలంటే ఇస్లామ్ రెండు ఉపాయాలను సూచించినది.

1. మొదటిది : భర్త, తండ్రి కుటుంబ నాయకులు, కుటుంబ కార్యదర్శులు, రక్షకులు, కుటుంబానికి ఒక నాయకుడు. కార్యనిర్వాహకుడు లేకున్నచో కుటుంబ స్థితి మెరుగు పడటము అసాధ్యము. అలాంటి కుటుంబములో అరాచకము, కలహము తప్పక ఏర్పడుతాయి. కుటుంబములోని ప్రతి వ్యక్తి తానంతట తాను అధికారి అయి ఎవరి రక్షణకు లొంగడు. వాడిని దండించువాడు లేకున్నచో సుఖ సంతోషాలకు, శాంతి భద్రతలకు కుటుంబము దూరమగును.

అందుకే ఈ అరాచకమును అరికట్టాలంటే కుటుంబానికి ఒకడు అధికారిగా, పెద్దవాడుగా యుండి తీరాలి. వాడు కార్యదర్శిగా కూడా ఉండాలి. అతనే ఇంటి సభ్యులందరిని కాపాడుటకు, వారిని తీర్చిదిద్దుటకు బాధ్యుడు. వారి పోషణకు అతనే బాధ్యుడు. అలాగే వారి రక్షణకు కూడ అతనే అధికారి కావాలి.

2. రెండవ ఉపాయము (యుక్తి) : ఇంటిబైట పనులన్నిటికి పురుషుడ్ని బాధ్యుడుగా చేసిన తరువాత స్త్రీని అనవసరంగా ఇల్లు వదలి తిరగకూడదని ఇస్లామ్ ఆదేశించినది. ఆమె తన ఇంటిలోపలి బాధ్యతలను ఏ కొరత లేకుండా ప్రశాంతముగా, నెమ్మదిగా నెరవేర్చవలెను. అందుకే బైట పనుల నుంచి ఇస్లామ్ స్త్రీకి విముక్తి కలిగించింది. ఒకవేళ అనివార్య పరిస్థితిలో స్త్రీ ఇల్లు వదలి వెళ్ళినా ఇంటి పద్ధతులు, పిల్లల దిద్దుబాటులో ఏ మాత్రం తేడా రాకూడదు. స్త్రీ అనవసరంగా ఇల్లు వదలి తిరగకూడదని ఇస్లాం ఆదేశించినది. అవసర సమయాలలో మాత్రమే ఆమె బైటకు వెళ్ళవచ్చునని అనుమతించబడినది. ఇస్లాము సూత్రమేమిటంటే కేవలం ఇల్లే ఇల్లాలికి పదిలమైన స్థలంగా వుండాలి ఇంటి బాధ్యతలకు ఆమే అసలైన హక్కుదారి.

స్త్రీకి ప్రసాదించబడిన తెలివితేటలు, శక్తి సామర్ధ్యములను ఇంటిని చక్కదిద్దడానికి, పిల్లల శిక్షణ, పెంపుదల, అభివృద్ధికై అంకితము చేయాలి. దానితో వారు మంచి పురుషులు, మహానుభావులై జీవిత బాధ్యతలను నెరవేర్చువారు కావాలి.

**ఇక ఇతర సంబంధాల వివరణ :**

రక్త సంబంధాలు వివాహ బంధాలతో మానవ హక్కుల పరిధి పెరుగుతుంది. ఈ మైదానములో వచ్చు వారందరికి ఒకరినొకరు సహాయము చేసుకొని వారిని బాగుపరుచుట కొరకు ఇస్లాం కొన్ని నిబంధనలు విధించినది.

1 – ఒకే కప్పు క్రింద ఎల్లప్పుడు కలిసి మెలసి నివసించు స్త్రీ, పురుషుల మధ్య వివాహ సంబంధాన్ని ఇస్లామ్ నిషేధించినది. కావున ఈ క్రింద వ్రాయబడిన బందువుల మధ్య వివాహ సంబంధము నిషేధించబడినది.

- ✦ తల్లి – ఆమె కుమారుడు, తండ్రి – అతని కుమార్తె.
- ✦ తండ్రి – (మరో) భార్య (మారుతల్లి) మరో భర్త – అతని కుమారుడు.
- ✦ తల్లి – (మరో) భర్త, అతని పెంపుడు కూతురు – బందుత్వము
  ఒకే తల్లి చనుపాలు త్రాగడములో అన్న తమ్ముళ్ళు, అక్కచెల్లెళ్ళ బందుత్వాలు ఏర్పడిన, వారి మధ్య వివాహ సంబంధాలు ఏర్పడకూడదు.
- ✦ చిన్నాయన, పెద్దనాయన (పెత్తండ్రి) – మరి వారి అన్నదమ్ముల కూతుర్లు
- ✦ చిన్నమ్మ, పెద్దమ్మ – వారి అన్నదమ్ముల కుమారులు
- ✦ మామ (ఖాలు) – మరియు ఆయన అక్కాచెల్లెళ్ళ కూతుర్లు

- ✦ అత్త (ఖాలా) - ఆమె అక్కాచెల్లెళ్ళ కుమారులు
- ✦ భార్య తల్లి (అత్త) - ఆమె కుమార్తె భర్త (అల్లుడు)
- ✦ భర్త తండ్రి (మామ) - ఆయన కుమారుని భార్య (కోడలు)

వీరి మధ్య వివాహము నిషేధించుటలో చాలా ప్రయోజనాలు కలవు. ఇలాంటి స్త్రీ, పురుషుల బంధుత్వాలు ఎల్లప్పుడు పరిశుద్ధముగా, పవిత్రంగా నిలిచిపోవాలి. అతిప్రేమ, మిక్కిలి మమకారము, పవిత్రరీతిలో ఎలాంటి సందేహాలు, ఆటంకాలు లేక కలిసిమెలిసి ఉండవలెను.

అందుకే వారి మధ్య వివాహం జరగకూడదని ఇస్లామ్ కోరినది.

2 - ఒకే వంశము ఒకే కుటుంబములో ఒకడు ధనికుడు మరొకడు నిరుపేద. ఒకడు ఐశ్వర్యవంతుడు, మరొకడు కూటికి లేనివాడు. ఇలా పలురకాల వారందరూ వుంటారు. అందుకే మానవునిపై గల హక్కులలో దగ్గర బంధువులకు ప్రత్యేకత కలదని ఇస్లామ్ చాటి చెప్పింది. దీన్ని షరీఅత్ భాషలో (సిలెరహ్మి[1]) బంధుత్వాన్ని కలుపుకునిరావడము అంటారు.

ఖురాను, హదీసులలో సిలేరహ్మి తప్పక చేయమని చాలా ఆదేశాలు కలవు. ఇలా చేయకపోవడము కబీరా గునాహ్[2]గా పేర్కొనబడినది.

---

1. అంటే బంధువులతో మంచిగా ప్రవర్తించడము, కష్టాలలో ఆదుకొనడము వారితో కలిసిమెలిసి ఉండడము.
2. పాపములు 2 విధములుగా యుంటాయి. 1. కబీరా 2. సఘీరా 1 - కబీరా అంటే త్రాగుడు, జూదము, వ్యబిచారము వంటి పెద్ద పాపాలు. వాటినుంచి విముక్తి కలగాలంటే తౌబా (పశ్చాత్తాపము) చేయాలి.

ఒకవేళ పేదవాడికి ఆపద వచ్చినను బంధువులలోని ఐశ్వర్యవంతులే అతనిని ఆదుకొనవలెను. తగిన సహాయం చేయవలెను. కనుకనే జకాతు పుచ్చుకొనుటకు అర్హులైనవారిలో దగ్గర బంధువులె మొదటి హక్కుదారులని తెలుపబడినది.

3 – ఇస్లామ్ వారసత్వ చట్టాన్ని తెచ్చినది. మరణించిన వాడు డబ్బును వదలి వెళ్ళాడంటే అది ఒకేచోట వుండకూడదు. ఆ డబ్బు వారసులది.

ఖురానే షరీఫ్‌లో గల 'ఆయాతె మవారీస్' (వారసత్వ ఆయతుల) ప్రకారం వారసులకు నిర్ణయించబడిన భాగాలు ఇయ్యవలెను. బంధుత్వం ఎంత దగ్గరైతే వారసత్వం లభించుటకు అంత అనుకూలము కలదు.

మనిషి మరణించిన తర్వాత వాని ధనము పంచబడును. అది చాలామంది బంధువులకు ఉపయోగపడును. దాంతో చాలామందికి మంచి జరుగును. ఇస్లాం తెచ్చిన ఇలాంటి వారసత్వ చట్టము వేరే ప్రపంచ చట్టాలలో నాడు, నేడు ఎన్నడునూ లేదు. ఇది ఇస్లాం ప్రత్యేకత.

ప్రస్తుత కాలములో కొన్ని జాతులు ఇస్లాం వారసత్వ చట్టాన్ని అమలు పరచుట మొదలుపెట్టాయి. కాని ఈ రోజు కొందరి ముస్లిముల పట్ల సిగ్గుచేటయిన విషయాలలో ఒకటేమిటంటే వారే తమ మూఢత్వము అజ్ఞానాంధకారము వలన కుమార్తెలను వారసత్వము నుంచి తొలగించే వ్యాధికి గురి అవుతున్నారు. ఇది ఘోరమైన పాపము, అఖండ దౌర్జన్యములలో ఒకటి. మరియు స్పష్టంగా నిరూపించబడ్డ ఖురానే షరీఫ్ ఆజ్ఞలకు నిరాకరణము.

మనిషి తన కుటుంబ సంబంధాల తర్వాత తన స్నేహితులు, ఇరుగుపొరుగు, పక్కింటివారు, వూరు, వాడ మరియు వివిధ పనుల వారితో అతడు కలుస్తూ

వుంటాడు. వారందరితో నీతి, నిజాయితీ, మంచి గుణాలతో ప్రవర్తించమని ఇస్లామ్ ఆజ్ఞాపించినది. ఏ విధంగా వాడు వారిని తన చెడు, దౌర్జన్యం నుంచి కాపాడుతాడో అదే ప్రకారము వారు కూడ తన చెడు అవినీతికి గురి కాకుండా అతనిని చూడాలని ఇస్లామ్ కోరుకుంటుంది. మానవులు దేవుని పట్ల భయభక్తులు కలిగి ఉండి మంచి కార్యములలో ఒకరినొకరు సహకరించవలెను. ఐనను ఇలాంటి హక్కులలో బేధాలు ఉంటాయి. దగ్గర బంధువులు మన మంచి ప్రవర్తనకు ఎక్కువ అర్హులు. ఆ తరువాత ఇరుగు పొరుగు. కావున దైవదూత జిబ్రయీల్(అలైహిం) దైవ ప్రవక్త రసూలుల్లాహ(సల్లం) గారితో పక్కింటివారికి ప్రత్యేకత ఇవ్వమని వారికి మేలు చెయ్యమని ఎల్లప్పుడు చెప్పేవారు. దానితో పక్కింటివాన్ని వారసుడుగా చేస్తారేమోనని రసూలుల్లా (సల్లం) అనుమానించేవారు.

ఈ హదీసు ద్వారా పక్కింటి వ్యక్తికి గల ప్రత్యేకత తెలుస్తున్నది. రసూలుల్లా (సల్లం) తన పక్కింటి యూదుడు కనపడకపోయేసరికి స్వయంగా అతనింటికెళ్ళి అతన్ని పరామర్శించెను.

ఇంకనూ మానవునిపై ఇతర ముస్లిమ్ సహోదరులకు చాలా హక్కులు కలవు. ఆకలితో అలమటించు వారికి అన్నదానము చేయవలెను. వీలైతే వారిలో వస్త్రాలు లేని వారికి వస్త్రదానము చేయవలెను.

ఆపదలో నున్న వార్ని ఓదార్చడము, ఆదుకొనడము, రోగిని పరామర్శించడము, దారి తప్పిన వానికి దారి చూపడము, సంపాదన లేనివానికి పని వెతికివ్వడము చేయాలి. దాంతో వాడు తనను, తన కుటుంబాన్ని పోషించుకొనును. ఇలాంటి పనులు మరి ఇందుకు సంబంధించినవి చేయవలెను.

హదీసులో ఈ విధంగా వచ్చినది :

«المسلم أخو المسلم لا يظلمه ولا يسلمه»

(ఒక ముస్లిము మరో ముస్లిముకు సహోదరుడు, వాడు అతనికి అన్యాయము చేయడు. ఏ ఆపదకు వాడ్ని గురి చేయడు.)

ఖురాను షరీఫ్ ద్వారా ఈ విధంగా తెలుస్తున్నది :

﴿ وَتَعَاوَنُوا عَلَى الْبِرِّ وَالتَّقْوَىٰ وَلَا تَعَاوَنُوا عَلَى الْإِثْمِ وَالْعُدْوَانِ ﴾

1. పుణ్యము మరియు దైవభక్తికి సంబంధించిన కార్యములలో ఒకరికొకరు తోడ్పడాలి. పాపము మరియు దౌర్జన్యముతో కూడిన కార్యములలో ఒకరికొకరు సహకరించకూడదు. *(సూరయే మాయిదా ఆయత్ 2)*

﴿ إِنَّمَا الْمُؤْمِنُونَ إِخْوَةٌ ﴾

(2. ఈమాను గలవాళ్ళు (విశ్వాసియులు) మాత్రమే అన్నదమ్ములు. ఇలాంటి బంధుత్వాలు ముస్లిములు మరియు వారిపై ఇతరులకు గల హక్కులను అనుసరించి చాలా కలవు). ఇలాంటిదే మరొక ఆయత్‌లో ఇలా తెలుపబడింది : *(సూరయె హుజురాత్ ఆయత్ 10)*

﴿ وَإِنْ أَحَدٌ مِّنَ الْمُشْرِكِينَ اسْتَجَارَكَ فَأَجِرْهُ حَتَّىٰ يَسْمَعَ كَلَامَ اللَّهِ ثُمَّ أَبْلِغْهُ مَأْمَنَهُ ﴾

(3. ముష్రిక్‌లలో ఎవరైనా నీ శరణు కోరితే అతనికి శరణు కల్పించుము. వాడు అల్లా ఉపదేశము వినవలెను. తర్వాత ప్రశాంత ప్రదేశమునకు అతన్ని చేర్చుము.) *(సూరయె నూర్)*

ఈ చిన్న విషయాల నుంచి విశాల ప్రపంచములో గల సర్వ ముస్లిము సహోదరులపై నిగా వేయుము. వీరందరికి ఇస్లాము కొన్ని చట్టాలు, నిబంధనలు నిశ్చయించినది.

అవి ముస్లిములను దైవభక్తి, పుణ్యము, మంచి కార్యాలలో ఒకరినొకరు తోడ్పడేలా చేస్తాయి. అందువలన వారు తమ ప్రాణము, ధనము, మర్యాదకు ఎలాంటి లోటు రానీకుండా ప్రశాంత వాతావరణములో జీవించెదరు. ఇలాంటి మంచి నిబంధనలు ఈ ప్రకారంగా నున్నాయి :

1 – పర స్త్రీ పురుషుల గౌరవ, మర్యాదలు కాపాడుటకుగాను వారి మధ్య కలయికను ఇస్లాము రద్దు చేసింది. తమ చూపులను కిందికి దించుకోమని, చూడకూడని దాన్నుంచి కళ్ళను కాపాడుకోమని అల్లాహ్ ఆజ్ఞాపించాడు. చూపును కాపాడుకోవడము ముస్లిమ్ స్త్రీ పురుషులకు సమానంగా ఉపయోగపడే విషయము. ఎందుకనగా చూపుతోనే స్త్రీ, పురుషుల మధ్య కలయిక మొదలౌను. ఖురానులో ఈ విధంగా వ్రాయబడినది :

﴿ قُل لِّلْمُؤْمِنِينَ يَغُضُّوا مِنْ أَبْصَارِهِمْ وَيَحْفَظُوا فُرُوجَهُمْ ذَٰلِكَ أَزْكَىٰ لَهُمْ ﴾

(ఓ ముహమ్మద్! మీరు ఈమాన్ గలవారితో చెప్పండి. వారు తమ చూపును క్రిందికి దించుకుని రహస్యాంగాన్ని కాపాడుకోమని చెప్పుము ఇది వారికి లాభదాయకమైనది.)

స్త్రీలకు ప్రత్యేకంగా కొన్ని పనులు ఇస్లాం నిర్ణయించెను. అవి పురుషులకు సాధ్యము కానివి. అలాగే పురుషులకు గాను కొన్ని పనులు కేటాయించబడినాయి. అవి స్త్రీలకు వీలుకానివి. స్త్రీలు ఎల్లప్పుడు ఇంటిపాటునే వుండి దాన్ని ప్రశాంత నిలయముగా మార్చమని ఇస్లామ్ కోరినది. మరియు పురుషులకు

శాంతి సుఖాలను కలిగించి, వారికి అండగా ఉండవలెనని ఇస్లాం తెలిపినది.

1 – పురుషుడు జీవిత కష్టాలతో పోరాడి ఇంటికి చేరుకున్నప్పుడు వానికి శాంతి, విశ్రాంతి, మనసుకు ఆనందము అవసరము. అవి ఇంటిలోనే స్థిరపడి తనకై వేచియుండు అర్ధాంగిలో లభించును. ఆమె అతనికి అన్నము, నీళ్ళు అందించును. సౌఖ్యము కలిగించును.

వ్యాపార సంస్థలు, కర్మాగారాలలో పని లేక ఉద్యోగము చేయు భార్యామణి ఇలా చేయలేదు. ఎందుకంటే ఆమె కూడ పని వల్ల శ్రమపడి అలసి ఉన్నందువలన తనకు విశ్రాంతి, తన భర్తకు సేవ ఒకే సమయములో జరుగని విషయము.

2 – స్త్రీలు విచ్చలవిడిగా తిరగకూడదని, తన సొగసు అందమును చూపించుకుంటూ ఇల్లు వదిలి బయట తిరుగుటను ఇస్లామ్ నిషేధించినది. దానివలన పర పురుషులకు నష్టము వాటిల్లును. వారి కోరికలను రెచ్చగొట్టి పాపాలలో పడుటకు కారణమగును. మరియు స్త్రీలకు రక్షణ కలిగించు వారే స్త్రీలను పురుషుల దురాగతానికి అప్పగించువారు కాకూడదని, అందువల్ల స్త్రీలను బయట తిరగకూడదని ఇస్లామ్ కోరినది.

స్త్రీ, పురుషులు ఇరువురికి సరిపోవు దుస్తులు ధరించమని ఇస్లాము కోరినది. ధరించే వస్త్రాలు ఉపద్రవమునకు దారి తీయకూడదు.

3 – ప్రజల గుణాలను చెరచు ఆటపాటలను ఇస్లాం నిషేధించినది. మనస్సును మైమరపించి, నీచమైన కామ కోరికలను రెచ్చగొట్టే పనులను ఇస్లాం ఇష్టపడదు. (ఒప్పుకోదు). ఇలాంటి పనులు మన సమయమును, ధనమును, ఆరోగ్యమును పాడుచేయును.

4 – ముస్లిములు తమ ఐకమత్యాన్ని సంఘ సౌభాగ్యాన్ని కాపాడమని, వారి మధ్య చీలిక రానివ్వకూడదని, తేడాలు, కలహాలు కలిగించే కారణాల నుంచి దూరమై మంచిగా జీవించమని అల్లాహ్ గట్టిగా ఆజ్ఞాపించాడు. ఏ ఒక్క విషయములోనైనా వారిలో తేడా వచ్చినచో దాని పరిష్కారము అల్లాహ్ (తఆలా) దివ్య గ్రంథములో, అతని ప్రవక్త(సల్లం) హదీసులలో నిష్కల్మషమైన మనసుతో వెతకాలి. ఒకవేళ ఏ ఒక్క విషయముపై స్థిరపడకపోతే దాన్ని అల్లాహ్ (తఆలా)కే వదలవలెను. అధికారులు, నాయకుల మాట వినాలి. సంఘ విద్రోహులకు, చెడ్డ ప్రజలకు, కుట్రపన్నే వారికి దూరముగా ఉండవలెను. వారు తమ శక్తులను నాశనము చేసుకోకూడదు. పగ ద్వేషాలతో పరస్పరం తగాదా పెట్టుకుని తమ జాతి ప్రజలను అవమాన పరచకూడదు.

5 – సాంకేతిక, సామాజిక విద్యలు, మంచి సంపాదనా రీతులు ముస్లిమేతరుల దగ్గర కూడ నేర్చుకొనుటకు ముస్లిములకు అనుమతి కలదు. కాని జీవిత సరళి విషయంలో వారి మాదిరిగా కాకూడదు. ఒక జాతి ఇతర జాతి మాదిరిగా ఎప్పుడు కావాలని కోరుతుందంటే, తన కోసము క్షీణత, నీచత్వం, హీనస్థితిని అంగీకరించినపుడు. లేక గొప్పదనము, అభివృద్ధి పురోగమనములను కోరుకున్నపుడు.

అలాగే తన కోసం హీనస్థితిని అంగీకరించినట్లైతుంది. ఫలితము తన సొంత సంస్కృతీ నాగరికతలకు దూరము కావడమే.

ఇందుకే ప్రవక్త (సల్లం) గారు ఇస్లాం వ్యతిరేక జాతుల అడుగుజాడలలో నడవకూడదని, వారి నాగరికతను చేపట్టకూడదని గట్టిగా చెప్పారు. ఏ కొంచెం తెలివి ఉన్నా ఈ సత్యాన్ని గ్రహించవచ్చును.

ప్రతి జాతి, వంశముల ఘనత వారి వస్త్రాలు లేక వారి జీవనరీతి, సంస్కృతిపై ఆధారపడి వుండదు. వారి గొప్పతనము చదువు సంస్కారములు, మంచి క్రమశిక్షణ, గట్టి పనితనము, ఉత్సాహము వంటి గొప్ప పునాదులపై నిలిచి వుంటుంది. అందుకే అధికారము, గొప్పతనము, అభివృద్ధి కావాలంటే ఏ కారణాల వల్ల ఇతర జాతుల వారు ఈ లక్షణాలను పొందారు, అవి వారి దగ్గర నేర్చుకొనవలెను.

జాతి గౌరవమును పడగొట్టే లక్షణాల పట్ల మొగ్గకూడదు. అలాగే తన జాతి శక్తులను, గట్టితనమును నాశనము చేసి, ఇతర జాతులతో కలిపే లక్షణాలకు దూరంగా వుండాలి.

ముస్లిములు, ముస్లిమేతరుల పట్ల పక్షపాతముతో ఉండకూడదు. వారిపట్ల నీతిరాహిత్యముగా ప్రవర్తించకూడదు. వారి దేవుళ్ళను దూషించకూడదు. వారి పెద్దలను కించపరచకూడదు. వారి మతాలను హీనపరచరాదు. అలాగే వారితో తగవును ఆరంభించకూడదు. అయితే వారిని అల్లాహ్ దారికి ఆహ్వానించవలెను. ముస్లిమేతరులు ముస్లిములతో ప్రశాంత జీవితం కోరుతున్నప్పుడు వారిని ఇస్లామ్ వైపు పిలుచుటకు అవకాశము లభిస్తున్నప్పుడు అల్లాహ్ దారిపై నడుచువారికి ఆటంకము కలిగించనప్పుడు, ముస్లిముల హక్కులపై దౌర్జన్యము చేయనప్పుడు ముస్లిములు వారితో శాంతముగా, మంచిగా ప్రవర్తించవలెను.

ఇస్లామ్ గొప్ప ఆచారాలలో ఒకటి ఏమిటంటే ముస్లిములు ఇతరులతో ప్రేమ, మానవత్వము, మమకారము వంటి గొప్ప లక్షణాలతో ప్రవర్తించడం ఆవశ్యము. వారి కోసము అల్లాహ్ అంగీకరించిన మతము వైపు రమ్మని ఇతరులకు నచ్చచెప్పాలి. ఇతరుల పట్ల పక్షపాతము, దుర్బుద్ధి, దౌర్జన్యము, చిన్నచూపుతో

ప్రవర్తించడము ఇస్లాము ఖండిస్తున్నది. ఇవి ముస్లిముల లక్షణాలకు తగనివి. ముస్లిం వ్యక్తి ప్రజలందరికి ఆదర్శం. మహనీయుడు కావాలి. మంచి అలవాట్లు, విశాల హృదయము, గొప్పతనము, నీతి వంటి లక్షణాలలో అతను జీవితము గడపాలి. అతని అడుగు జాడలలో ఇతరులు నడవగలగాలి. అతని నీతి, నిజాయితీపై ఆధారపడ్డ గుణాలతో వారు తమ హృదయాలను పవిత్రము చేసుకోవాలి. సమాజంలో ఎలాంటి నీచత్వము కలుగకూడదు. ఇతర వ్యక్తి కలిగించే ఆపదలో చిక్కినవాడు గత్యంతరములేని స్థితిలో ముస్లిముల శరణము కోరినపుడు వానికి శరణము ఇవ్వమని వాని హక్కు తిరిగి ఇప్పించమని ముస్లిములు ఆజ్ఞాపించబడ్డారు. కావునా అల్లాహ్ ఈ విధంగా తెలిపినాడు :

﴿ وَإِنْ أَحَدٌ مِّنَ الْمُشْرِكِينَ اسْتَجَارَكَ فَأَجِرْهُ حَتَّىٰ يَسْمَعَ كَلَامَ اللَّهِ ثُمَّ أَبْلِغْهُ مَأْمَنَهُ ﴾

(ముష్రిక్(అవిశ్వాసులలో) ఎవరైనా శరణు కోరినచో వానికి శరణు ఇవ్వవలెను. అప్పుడు వాడు అల్లా మాటలు (దైవ సందేశము) వినుటకు వీలుండును. తర్వాత వాన్ని ప్రశాంత ప్రాంతానికి చేర్చుము.)

ఈ ఆయత్ ద్వారా ముస్లిము కాని వారికి రక్షణ ఇవ్వమని, నిజమును వానికి వినిపించమని తరువాత నిర్భయ ప్రదేశానికి వాన్ని చేర్చమని అల్లాహ్ ఆజ్ఞాపించాడు.

• • •

# మూగజీవాల హక్కులు

ఇక మేము నాల్గవ రకమైన హక్కును తెలుపుతున్నాము :

అల్లాహ్ (తఆలా) మనిషికి సర్వసృష్టిపై గొప్పదనాన్ని, పెద్ద స్థాయిని ప్రసాదించాడు. వాటిపైన అతనికి సర్వ అధికారాలు అల్లాహుకు ఇష్టమయ్యే పద్ధతిలో కల్పించాడు. వాటన్నిటితోను సేవ పొందమని, అతని ఇష్ట ప్రకారము అనుభవించమని అనుమతినిచ్చాడు.

మానవుడు ఈ భూమి మీద గల యావత్తు సృష్టిరాసుల కన్నా గొప్పవాడు కాబట్టి ఈ అధికారము వానికి కలదు. అల్లాహ్ మానవునిపై సర్వసృష్టికి కొన్ని హక్కులు విధించాడు. కాబట్టి అతను ఆ హక్కులకు న్యాయము చేయవలెను. వారికి నష్టము చేకూర్చకూడదు. నిత్య అవసరము లేనిదే వాటికి ఏ బాధ కలిగించకూడదు. వాటితో ప్రయోజనము పొందుటకు, వాటి సేవను ఉపయోగించుటకు మంచి పద్ధతులు, న్యాయరీతులు ఉపయోగించవలెను.

సర్వసృష్టితో మంచిగా ప్రవర్తించమని షరిఅతే ఇస్లామ్ ముతవాతిర్ హదీసులు (చాలా గొప్పరీతిలో స్పష్టమైన ఆధారాల) ద్వారా ఆజ్ఞలు జారి చేసినది.

జంతువుల కీడు నుంచి రక్షణ పొందుటకు లేక వాటి మాంసము తినుటకు తప్ప మరే కారణాల వల్ల జంతువులను చంపుటకు అనుమతి లేదు. కావున ఏ అక్కరా లేకుండా, కేవలం తమాషాకు వినోదానికి జంతువులను చంపకూడదని కఠినంగా ఇస్లాం ఆదేశించినది.

మానవుడు తినే జంతువులను చంపుటకు "జబహ్" పద్ధతిని ఇస్లామ్

నియమించినది. మాంసము వాటినుంచి పొందుటకు ఇదే మంచి పద్ధతి. "జబహ్" కాక వేరే పద్ధతి జంతువుకు ఇంతకన్నా తక్కువ బాధ కలిగించునేమో కాని మాంసపు ప్రయోజనాలను చాలావరకు వృధా చేయును. ఇలాంటి పద్ధతులను ఇస్లామ్ ఒప్పుకోదు.

అందుకే జంతువులను కరుణ లేకుండా కఠిన హృదయంతో క్రూరంగా చంపకూడదని ఇస్లాం గట్టిగా ఆదేశించినది.

క్రూర మృగములను, విష పురుగులను చంపవచ్చును. అది కేవలం మానవ రక్షణకే. మన ప్రాణాలు ఈ మృగములు, జంతువుల కన్నా గొప్పవి. విలువైనవి కనుక వాటిని చంపవచ్చునని అనుమతి లభించినది. అయినను వాటిని తీవ్రబాధ, చిత్రవధ చేసి చంపమని చెప్పలేదు. మనము సవారి చేయు, మన బరువులు మోయు జంతువులను వాటి శక్తికి మించి బాధపెట్టకూడదు కష్టము కలిగించరాదు. కనికరం లేకుండా కఠినంగా వాటిని కొట్టరాదని ఇస్లాం చాలా గట్టిగా ఆదేశించినది. పక్షులను కూడ అనవసరంగా పంజరంలో నిర్బంధముగా ఉంచకూడదని ఇస్లాం కోరుకుంటుంది. జంతువులకే కాదు వృక్షాలకు (చెట్లు, మొక్కలు) కూడా ఎలాంటి హాని కలిగించరాదు. పూలు, పండ్లు కోసుకోవచ్చును. కాని వాటిని నాశనము చేయడము అనవసరంగా పీకి వేయడము మంచిది కాదు. ఇవి ప్రాణుల (జీవించు వస్తువుల) పట్ల ఇస్లాం గొప్ప ఆచారములు. అలాగే ప్రాణము లేని వస్తువులను కూడా వృధా చేయకూడదని ఇస్లామ్ ఆజ్ఞాపించినది. కావున నీటిని అనవసరంగా వదిలి వేయడము, వృధా చేయడాన్ని ఇస్లాం నిషేధించినది.

# సార్వకాలిక, సార్వజనీన ధర్మము

ఇంతవరకు మీకు తెలిపినది కాంతివంతమయిన మచ్చలేని షరీఅతె ఇస్లామ్ చట్టాల, ఆచారాల గురించిన సంక్షిప్త సమాచారము.

మన ప్రవక్త హజరత్ ముహమ్మద్(సల్లం) సర్వ లోకాల జీవుల వైపు ఇస్లామ్ సందేశముతో అవతరించినారు. వారందరికి దాని ఆజ్ఞలను అందచేసారు. మానవుల మధ్య ఈ షరీఅత్ ఎలాంటి బేధాలు కల్పించలేదు. కేవలం భక్తి, విశ్వాసము, పుణ్య పనుల వలననే అబేధాలు ఏర్పడతాయి.

వాస్తవమేమిటంటే, మనుషుల మధ్య జాతి, దేశము, రంగుల వలన బేధాలు ఏర్పరిచే మతాలు, చట్టాలు సర్వ ప్రపంచ జనులకు మతాలు కాబోయే ప్రసక్తే లేదు. కావున ఒక జాతిలోని, వ్యక్తి మరో జాతి వ్యక్తి కంటే గొప్పవానిగా భావించుటకు ఇస్లాంలో అవకాశమే లేదు. ఇలాంటి రీతులు, ధర్మ పన్నాగాలు ఎంతో కాలము సాగలేవు.

వీటికి బదులుగా ఇస్లామ్ సార్వజనీన ధర్మముగా మన ముందు అవతరించింది. ఏ మనిషి అయినా సరే "లాయిలాహ ఇల్లాలాహు" (అల్లాహ్ తప్ప మరెవ్వడూ దేవుడు కాజాలడు) అని చిత్తశుద్ధిగా నమ్మి నోటి ద్వారా తన అంగీకారాన్ని ప్రకటిస్తే చాలు, అతడు ఇస్లాం ధర్మములో ఒక సభ్యుడిగా పరిగణించబడును.

అతడు ఇతర ముస్లిమ్ సహోదరులతో సమాన హక్కులు పొందగలడు. ఈ మతంలో వ్యక్తి గొప్పతనము జాతి, భాష, దేశం, రంగు, రూపులపై ఆధారపడి ఉండదు. ఇక్కడ అందరూ సమానులే. తేడా ఏదైనా ఉంటే అది శీలము మీదే

ఆధారపడి ఉంటుంది. దైవభక్తి, సుగుణము, సత్కార్యములే వ్యక్తి గొప్పతనమునకు కొలమానములు.

అలాగే ఏ ఒక్క జాతి అలవాట్లపై దాని వంశ పారంపర్య లక్షణములపై గాని, ఏ ఒక్క కాలపు స్థితిగతులపై ఈ మత ఆచారాలు ఆధారపడి యుండలేదు. ఇస్లాం అన్ని దేశాలకు అన్ని జాతులకు అన్ని కాలములకు మానవుని అవసరాలకు సరిపోయేటట్టు ప్రపంచానికి అందించబడినది. ఈ మానవుడ్ని పుట్టించిన ప్రభువే ఈ ధర్మాన్ని కూడా అవతరింపజేసినాడు.

ఆయన మానవ అవసరాలు ఏమిటో బాగా ఎరుగును. అందుకే షరీఅతే ఇస్లాం సార్వకాల, సార్వజనీన చట్టము అయినది. ఇది ప్రతికాలములో, ప్రతి జాతిలో మనిషి లక్షణాలకు సరిపోయే రీతిలో కలదు.

## هذا الكتاب يحتوي على:

* معنى الإسلام وحقيقته.
* السبيل إلى معرفة أمر الله وشرعه.
* معرفة الأنبياء والدلائل على صدقهم.
* أركان الإسلام والإيمان.
* بيان أن تطبيق الشريعة عبادة لله وأنها جاءت لحفظ الضرورات الخمس (الدين، والعقل، والنفس، والمال، والعرض) .
* مصادر الشريعة.
* الجهاد في سبيل الله.
* الحقوق الواجبة على الأفراد .

ح المكتب التعاوني للدعوة والإرشاد بالبطحاء. ١٤١٥هـ

فهرسة مكتبة الملك فهد الوطنية

اللاحم ، حمود بن محمد

مبادىء الإسلام / ترجمة محمد العمري

٨٠ ص ؛ ١٧X١٢سم

ردمك X-٠٢-٧٩٨-٩٩٦٠

( النص بلغة تلغو )

١- الإسلام - مبادىء عامة

٢- الوعظ والإرشاد

أ- العمري، محمد ( مترجم ) ب- العنوان

ديوي ٢١١ ١٥/٠٩١٦

رقم الإيداع: ١٥/٠٩١٦

ردمك : X-٠٢-٧٩٨-٩٩٦٠

المكتب التعاوني للدعوة والإرشاد

في منطقة البطحاء

ص.ب: ٢٠٨٢٤ الرياض ١١٤٦٥

هاتف: ٤٠٣٠٢٥١ - ٤٠٣٠١٤٢ - ٤٠٣٤٥١٧ - ٤٠٣١٥٨٧

فاكس: ٤٠٥٩٣٨٧

تحت إشراف

وزارة الشؤون الإسلامية والأوقاف والدعوة والإرشاد

حقوق الطبع محفوظة للمكتب

لا يسمح بطبع أي جزء من هذا الكتاب إلا بعد موافقة خطية مسبقة من المكتب